RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

హైదరాబాద్ 15 మార్చ్ 2026 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:241

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

## అదనపు కమర్షియల్ సిలిండర్ల కేటాయింపుకై కేంద్రానికి లేఖ

అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితిల ప్రభావంతో ఎల్.పి.జి సరఫరాపై అప్రమత్తమైన ప్రభుత్వం

బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే సహించేది లేదు

డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వాడితే చర్యలు కఠినం

భయాందోళనతోటే బుకింగ్స్ రెట్టింపు

పౌర సరఫరాల శాఖా భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఫిర్యాదుల స్వీకరణకు గాను1800-428-00-333 టోల్ ఫ్రీ నెంబర్

పరిస్థితిల పర్యవేక్షణకు హైలెవల్ కమిటీ ఏర్పాటు

కమర్షియల్ గ్యాస్ సరఫరా పై హోటల్ఙరెస్టారెంట్ అసోసియేషన్ ఫిర్యాదు

గృహ వినియోగం,ఆసుపత్రిలు,పాఠశాలలు, వృద్ధాశ్రమాలు,సంక్షేమ సంస్థలకు ఫిర్యాదు

కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20% నికే అందుతోంది

గృహ వినియోగదారులకు సరఫరా నిలకడగా సాగేందుకు చర్యలు

-సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ భేటీ

రాష్ట్రంలో కమర్షియల్ సిలిండర్ల సరఫరా కేవలము 20% నీకే పరిమితం అయిన నేపథ్యంలో రాష్ట్రానికి అదనంగా కమర్షియల్ ఎల్.పి.జి కేటాయింపులు చేయాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితిల ప్రభావం ఎల్.పి.జి సరఫరా పై చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై అన్ని వైపులా చర్యలకు ఉపక్రమించిందని ఆయన తెలిపారు.

తాజాగా ఏర్పడ్డ సంక్షోభ పరిస్థితిలలో ఎల్.పి.జి సిలిండర్లను బ్లాక్ చెయలని చూస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

తాజా పరిస్థితులు నేపద్యంలో గృహ వినియోగదారులతో పాటు వసతిగృహాలు,ప్రభుత్వ సంస్థలు, ఆసుపత్రిలకు కొరత లేకుండా చూసేందుకు గాను ప్రభుత్వం నిఘా తీవ్రతరం చేసిందని ఆయన చెప్పారు.

అయితే ఎక్కువ మంది గృహ వినియోగదారులు గ్యాస్ దొరకదన్న గందరగోళంతో బుకింగ్లు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయని ఆయన వివరించారు.

ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాలో ఎటువంటి



అవాంతరాలు ఏర్పడకుండా డిస్ట్రిబ్యూటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

రాష్ట్రంలో ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాపై ఏర్పడ్డ పరిస్థితిలను శుక్రవారం రోజున రాష్ట్రంలోనీ కలెక్టర్లు,ఎస్.పి లు సి.ఎస్ రామకృష్ణా రావు లతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం సాయంత్రం ఎల్.పి.జీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సమావేశం అయ్యారు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ పరపస్ లో వినియోగిస్తే చర్యలు కఠినాతి కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

సోషల్ మీడియా వేదికగా సృష్టించిన గందరగోళ పరిస్థితిలతో అయోమయం పాలైన వినియోగదారులు అవసరానికి మించి బుక్ చేసుకోవడంతోటే ఈ పరిస్థితి ఉత్పన్నం అయ్యిందన్నారు.

గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలు సంక్షేమ సంస్థలు, ఇతరత్రా ప్రజాపయోగ కార్యక్రమాలకు సరఫరా లో ఆటంకాలు తలెత్తితే పౌర సరఫరాల శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో 1800-428-00-333 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.

అంతే గాకుండా పరిస్థితిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు గాను హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

కమర్షియల్ గ్యాస్ సరఫరా 20% శాతానికి పరిమితం అయిన నేపద్యంలో ఇప్పటికే రాష్ట్ర హోటల్ఙరెస్టారెంట్ అసోసియేషన్ అధికారికంగా ఫిర్యాదు చేసిందన్నారు.

ఆ క్రమంలోనే అదనపు కమర్షియల్ ఎల్.పి.జి కేటాయింపులకై కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## 80 శాతం పూర్తయిన సంక్షేమ వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

వసతి గృహాల మరమ్మతుల బిల్లులు ప్రతి 15 రోజులకు క్లియర్ చేస్తాం

ఉపాధి హామీ కింద మెడిసినల్ ప్లాంట్స్ పెంచండి

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే ప్రజలు అడవిని కాపాడుతారు

వారసత్వంగా ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయండి

ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** సంక్షేమ వసతి గృహాల కోసం నిర్మిస్తున్న భవనాల్లో 80 శాతం పూర్తయిన వాటిని యుద్ధ ప్రతిపదికన రాబోయే మూడు నెలల్లో పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురావాలని సంక్షేమ శాఖ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి ఆయా సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షించారు. తదుపరి వైద్య, ఆరోగ్యశాఖ, దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

వసతి గృహాల మరమ్మతుల బిల్లులు ప్రతి 15 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఆర్థిక శాఖకు వచ్చే విధంగా ఒక సీనియర్ అధికారిని నియమించి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ వేసవిలో వసతి గృహాల మరమ్మత్తు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారుల నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు.

సంక్షేమ వసతి గృహాల అద్దెలు, ఎలక్ట్రికల్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు ప్రతినెలా చెల్లిస్తామని సంక్షేమ శాఖ అధికారులు సకాలంలో ఆర్థిక శాఖకు బిల్లులు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. గత ప్రభుత్వ కాలంలో ఈ బిల్లులు ఏడు నెలలకు ఒకసారి చెల్లించేవారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న మెటీరియల్ క్వాలిటీ చెక్ కోసం ఒక నిర్దిష్ట



యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

డైట్ చార్జీలు 40 శాతం పెంచాం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచాం, సంక్షేమ వసతి గృహాలకు సంబంధించిన బిల్లులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి చెల్లిస్తున్నాం ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు నిత్యం వసతి గృహాలను సందర్శించి స్థానికంగా జరుగుతున్న బోధన, భోజనంలో నాణ్యత, సంక్షేమ వసతి గృహాల్లో సదుపాయాలను పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

ప్రపంచం మొత్తం ఆయుర్వేదం వైపు చూస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మెడిసినల్ ప్లాంట్లు పెంచేందుకు ఆయుష్ శాఖ ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం సూచించారు. ఉపాధి హామీ పథకం లో భాగంగా గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మెడిసినల్ ప్లాంట్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలు అడవిని కాపాడుకుంటారని అటవీశాఖ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. పర్యాటక రంగం విస్తరిస్తే స్థానిక ప్రజలకు ఉపాధితో పాటు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. కాలుష్య కారకాలు వాటిని నియంత్రించకపోతే వచ్చే ప్రమాదాలు అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.

తరతరాలుగా వారసత్వంగా వస్తున్న దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించాలని దేవాదాయ శాఖ సమావేశం లో డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశాల్లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నతాధికారులు సభ్య సాచి గోష్, కృష్ణ ఆదిత్య, క్రిస్టినా, సువర్ణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయ నిధి కింద 'ములుగు' జిల్లా ఎంపిక.. కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి ప్రజాబలం 14 03 2026** నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" (Inclusive Cities for Women and Girls) కార్యక్రమాన్ని చేపట్టింది. దీంట్లో భాగంగా తెలంగాణలోని ములుగు జిల్లాను ఎంపిక చేశారు. ములుగు జిల్లాను ఎంపిక చేయడం పట్ల తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని శనివారం నాడు ఢిల్లీలో కలిసి ధన్యవాదాలు తెలియజేసారు .

ముఖ్యాంశాలు..

ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, మెరుగైన నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు.

ములుగులో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఞూ=) తయారీలో.. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ.. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారాన్ని అందిస్తుందని కేంద్రమంత్రికి సీతక్క చెప్పారు.

మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవను అభినందిస్తూ.. తెలంగాణలో ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల వేతనాలు పెంచాలి: మంత్రి సీతక్క విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పాలనా' (ఘ్రశ్రీఊ ాఎష్ట్రవఎవ - మిషన్ శక్తి) పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల గౌరవ వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ. 5,500, హెల్పర్లకు రూ. 3,000 మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నారని.. ఇది వారు చేసే పనికి, బాధ్యతకు ఏమాత్రం సరిపోదని మంత్రి సీతక్క కేంద్రమంత్రికి వివరించారు.

ఒక క్రెచ్‌లో దాదాపు 25 మంది పిల్లల సంరక్షణను చూడటం ఎంతో బాధ్యతతో కూడుకున్న పని అని.. ప్రస్తుత జీవన ప్రమాణాల దృష్ట్యా ఈ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని మంత్రి సీతక్క వివరించారు. తక్కువ వేతనాల వల్ల నిపుణులైన సిబ్బందిని ఈ పథకంలో కొనసాగించడం కష్టమవుతోందని.. ఇది పరోక్షంగా శిశు సంరక్షణపై ప్రభావం చూపుతుందన్నారు.

పనిచేసే తల్లులకు అండగా నిలిచే ఈ పథకం విజయవంతం కావాలంటే.. సిబ్బందికి ఇచ్చే వేతనాలను ప్రస్తుత వేతన ప్రమాణాలకు అనుగుణంగా పెంచాలని మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు.

### కాంగ్రెస్ ది మూసి సుందరీకరణ కాదు...మూసి భూముల ఆక్రమణ పథకం



- బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వార్తా 5 లో

### తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు మంత్రి తుమ్మల

వార్తా 2 లో





ప్రజాబలం

15 మార్చ్ 2026 ఆదివారం

# ఢిల్లీలో దోస్తి... గల్లీలో కుస్తీ

ప్రస్తుతం భారత రాజకీయాల్లో 'శత్రువుకు శత్రువు మిత్రుడు' అనే సూత్రం విపక్షాల ఐక్యతకు దిక్సూచిగా మారింది. ఇండీ కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం మరియు సీఈసీపై అభిశంసన తీర్మానం వంటి అంశాలు విపక్షాలను ఏకం చేయడానికి రాజకీయ అస్త్రాలుగా దొరికాయి. ఇవి కేవలం తీర్మానాలు మాత్రమే కావు, విపక్షాల ఐక్యతకు ఒక 'లిట్మస్ టెస్ట్' వంటివి. సంఖ్యాబలం లేకపోయినా ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో నెట్టగలమనే ఆత్మవిశ్వాసాన్ని ఇవి విపక్షాల్లో నింపాయి. అయితే, ఢిల్లీ స్థాయిలో కనిపిస్తున్న ఈ ఐక్యత రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి మాయమవుతోంది. బెంగాల్‌లో మమత వర్సెస్ కాంగ్రెస్–లెఫ్ట్, కేరళలో ఎల్డీఎఫ్ వర్సెస్ యూడీఎఫ్ పోరు విపక్షాల ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. సీట్ల సర్దుబాటు, ప్రాంతీయ అస్తిత్వ పోరాటాలు ఈ కూటమికి పెను సవాలుగా మారాయి. తమిళనాడు, మహారాష్ట్రలో పొత్తులు బలంగా ఉన్నప్పటికీ, పంజాబ్, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో విపక్షాల మధ్య 'పగటి పూట స్నేహం – రాత్రి పూట యుద్ధం' అనే చందంగా రాజకీయాలు సాగుతున్నాయి. శత్రువుకు శత్రువు మిత్రుడు అవుతారంటారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు ఈ సమీకరణంతోనే నడుస్తున్నాయి. ముఖ్యంగా విపక్ష కూటమి. పైకి చూస్తే ఎవరికి వారే అన్నట్టుగా కనిపిస్తున్నా.. రాజకీయ శత్రువు కళ్ల ముందు కనిపించే సరికి.. ఏకం అవ్వాలనే కసి పెరుగుతోంది. నిజానికి, విపక్షాలకీ కలవాలనుంది. కలవడానికి బలమైన కారణాలూ ఉన్నాయ్. ఇండీ కూటమి విచ్ఛిన్నమైనా విపక్షాల్ని ఏకం చేయడానికి అస్త్రాలు వరుసగా దొరుకుతున్నాయ్. అందులో మొదటిది లోక్‌సభ స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం. అఫ్‌కోర్స్ ఆ తీర్మానం వీగిపోయింది. రెండ్రోజుల చర్చ తరువాత.. బుధవారం సాయంత్రం నాటి ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆ తీర్మానాన్ని తిరస్కరించింది లోక్‌సభ. నిజానికీ ఈ తీర్మానం వీగిపోతుందని విపక్షానికి కూడా తెలుసు. కాకపోతే.. అందులో ఓ రాజకీయ వ్యూహం ఉంది. ఇండీ కూటమి ఐక్యతకు అదో లిట్మస్ టెస్ట్ లాంటిది. ఈ తీర్మానం విపక్షాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, వారిని ఒకే తాటిపైకి తెచ్చింది. ఎలా చెప్పగలరు అలా అంటే.. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి ఉమ్మడిగా నోటీసు ఇచ్చాయి. తీర్మానంపై చర్చ జరిగినప్పుడు కూడా ఒక్కటిగానే నిలబడ్డాయి. ఓటింగ్ సమయంలో కలిసే ఉండాలని మాట్లాడుకున్నాయి. ఓవరాల్‌గా.. సీట్ల సర్దుబాటులో సమస్యలు ఉన్నప్పటికీ.. బీజేపీ వ్యతిరేక పోరాటంలో తామంతా ఒక్కటేననే సంకేతాన్ని ప్రజల్లోకి పంపాయి విపక్షాలు. అటు బెంగాల్ లో మాత్రం పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడంతో పాటు మమతా బెనర్జీని గద్దె దించడమే పరమావధిగా ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో సున్నా స్థానాలకే పరిమితమైన ఈ కూటమి, ఈసారి క్షేత్రస్థాయిలో టీఎంసీ వ్యతిరేక ఓటును బీజేపీ వైపు మళ్లకుండా తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా తృణమూల్ ప్రభుత్వంపై ఉన్న అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలను అస్త్రాలుగా చేసుకుని మమతా కంచుకోటలను బద్దలు కొట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మమతా బెనర్జీకి అండగా నిలిచే మైనారిటీ , గ్రామీణ ఓటు బ్యాంకును దెబ్బతీయడం ఈ కూటమి ప్రధాన ఉద్దేశం. గతంలో కాంగ్రెస్‌కు పట్టున్న మాల్డా, ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో టీఎంసీని అడ్డుకుంటే, రాష్ట్రస్థాయిలో మమతా ప్రాభవం తగ్గుతుందని వీరి అంచనా. మమతా బెనర్జీకి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి ఓటు తమకే పడాలని, తద్వారా టీఎంసీని బలహీనపరిచి మళ్లీ రాష్ట్రంలో తాము ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని లెఫ్ట్–కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ టాస్క్ లో భాగంగానే వీరు సంయుక్తంగా భారీ ర్యాలీలు నిర్వహిస్తూ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. టీఎంసీకి వ్యతిరేకంగా నిరంతరం వీధుల్లో పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ వంటి యువజన సంఘాలను లెఫ్ట్ కూటమి ముందు వరుసలో నిలుపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జరిగిన కుంభకోణాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మమతా బెనర్జీ క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు. మమతా బెనర్జీని పూర్తిగా ఓడించలేకపోయినా, ఆమెకు మ్యాజిక్ ఫిగర్ అందకుండా చేయడమే ఈ కూటమి అసలు టాస్క్. తద్వారా రాష్ట్రంలో టీఎంసీ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయవచ్చని వీరు భావిస్తున్నారు. మమతా వ్యతిరేక ఓట్లు కేవలం బీజేపీకే పడతాయనే భ్రమను తొలగించి, తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడంలో ఈ కూటమి ఎంతవరకు సఫలమవుతుందనేది బెంగాల్ భవిష్యత్తును నిర్ణయించనుంది. ఒకవేళ వీరు గణనీయమైన స్థానాలు సాధిస్తే, అది బెంగాల్ రాజకీయాల్లో మమతా శకానికి ముగింపు పలికే తొలి అడుగు అవుతుందని అనుకోవచ్చు. మరో వైపు ఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రవేశపెట్టిన తీర్మానం నోటీసులో విపక్షాలు ఏడు ప్రధాన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, సామూహికంగా ఓటుహక్కును రద్దుచేశారని విపక్షాలు ఆరోపించాయి. కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో పేర్కొన్నాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే సీఈసీని తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. స్పీకర్ నోటీసును అంగీకరిస్తే ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయసభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది.

# తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు -- మంత్రి తుమ్మల

**నర్మేట్టలో రూ.300 కోట్లతో అత్యాధునిక పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం**
**కేవలం 18 నెలలలోనే ఫ్యాక్టరీ పనులు పూర్తి చేశాము - మంత్రి తుమ్మల**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం కానున్న నర్మేట్ట ఫ్యాక్టరీ**
**పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం -- మంత్రి తుమ్మల**
**నర్మేట్ట ఫ్యాక్టరీతో పెరగనున్న రైతుల ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు**





తెలంగాణను దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు, ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరించి రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక భరోసా ఇచ్చే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, ఒకసారి నాటితే 25 నుండి 30 సంవత్సరాలపాటు నిరంతర ఆదాయం అందించే ఈ పంట తెలంగాణ రైతులకు బంగారు భవిష్యత్తును అందించగలదని మంత్రి పేర్కొన్నారు.

శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట్టలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ. 300 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మరియు అధికారులతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను, సిబ్బందిని అభినందించిన మంత్రి, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త దశను తీసుకువస్తుందని పేర్కొన్నారు. అత్యాధునిక మలేషియా సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ దేశంలోనే అత్యాధునికమైన వాటిలో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. గంటకు 30 నుండి 120 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆయిల్ పామ్ పనులు ప్రారంభించి, కేవలం 18 నెలల రికార్డు సమయంలోనే పనులు పూర్తి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రూడ్ పామ్ ఆయిల్, పామ్ కర్నల్ ఆయిల్ తయారీతో పాటు 4 మెగావాట్ల సామర్థ్యంతో బయో పవర్ ప్లాంట్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానంలో పనిచేసే నీటి శు ద్ధి కేంద్రం వంటి అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె ఉత్పత్తి ప్రక్రియలో మిగిలే వ్యర్థాలను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ఆయిల్ పామ్ రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు.

మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రస్తుతం పంట మార్పిడి అవసరం ఏర్పడిందన్నారు. రైతులు వరి పంటపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మరియు సన్నాలకు ఇచ్చే బోనస్ కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పరిమితులు విధిస్తున్న నేపథ్యంలో రైతులు వరి మాత్రమే కాకుండా ఉద్యానపంటలు, కూరగాయలు, పామాయిల్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు అధిక ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటగా పామాయిల్ పంట ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ, మెకడామియా వంటి పంటలను కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. మార్కెట్ పరంగా కూడా ఈ పంట రైతులకు సులభంగా ఉండే పంటగా నిలుస్తుందని, పండిన గెలలను ఫ్యాక్టరీకి విక్రయించిన తరువాత మూడో రోజుకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ధాన్యం అమ్మకాలలో కొన్ని సందర్భాల్లో చెల్లింపులు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉండొచ్చని, అయితే పామాయిల్ రైతులకు వేగంగా చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.

అదేవిధంగా ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద, అడవి పందుల బెడద, అలాగే వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టపోయే సమస్యలు తక్కువగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.

పామాయిల్ సాగు చేయాలనుకునే రైతులకు రూ. 50,921 వరకు సబ్సిడీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మొక్కలను ఉచితంగా అందజేస్తున్నామని, డ్రిప్ పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. తాను మంత్రి బాధ్యతలు చేపట్టిన సమయంలో పామాయిల్ ధర టన్నుకు రూ. 12,000 మాత్రమే ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి దిగుమతి సుంకాన్ని పెంచేలా చేయడంతో ప్రస్తుతం టన్నుకు రూ. 21,546 కు చేరిందన్నారు. దీనిని రూ. 25,000కు పెంచాలని ప్రధానమంత్రిని కోరుతున్నామని తెలిపారు.

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో మరింత నమ్మకం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో పామాయిల్ సాగు విస్తరణకు ఈ ఫ్యాక్టరీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటు చేయనున్న ఆయిల్ రిఫైనరీ యూనిట్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.91 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు కొనసాగుతుండగా రాష్ట్రవ్యాప్తంగా 14 కంపెనీలు ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ పరిధిలోనే దాదాపు 42758 మంది రైతులు 1.8 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోనే 14361 ఎకరాల్లో 4,469 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టగా, జనగామ, యాదాద్రి భువనగిరి, గద్వాల్, నారాయణపేట, మహబూబాబాద్ జిల్లాల్లో కలిపి 49376 ఎకరాల్లో 13479 మంది రైతులు సాగు చేస్తున్నారని వివరించారు.

భారతదేశంలో వంట నూనెలకు భారీ డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రతి సంవత్సరం సుమారు 164 లక్షల టన్నుల వంట నూనెలు దిగుమతి అవుతున్నాయని మంత్రి తెలిపారు. అందులో దాదాపు 59 శాతం పామాయిల్ వాటానే అని పేర్కొన్నారు. గత ఏడాది మాత్రమే దేశం లక్షా 38 వేల కోట్ల రూపాయల విలువైన వంట నూనెలను దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని, ఇందులో పెద్ద భాగం పామాయిల్‌దేనని చెప్పారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని దేశం స్వయం సమృద్ధి సాధించాలంటే ఆయిల్ పామ్ సాగును విస్తరించడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు.

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందు రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మూడు రోజుల పాటు ప్రత్యేకంగా రైతుల సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వద్ద వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ విధానాలపై రైతులకు వివరాలు అందించాలన్నారు. అలాగే ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా చర్చించేలా డైరెక్ట్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఎకరానికి సుమారు 57 మొక్కలు నాటాల్సి ఉంటుందని, నాలుగో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని చెప్పారు. ఒకసారి సాగు ప్రారంభమైతే 25 నుండి 40 సంవత్సరాలపాటు దిగుబడి ఇస్తుందని వివరించారు. అంతర పంటలుగా కోకో, జాజికాయ, మెకడామియా వంటి పంటలను సాగు చేసి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.

పామాయిల్ సాగు ద్వారా రైతుల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం సాధ్యమైతే తెలంగాణ దేశంలోనే ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవడమే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగం అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆయిల్ పామ్ సాగు విస్తరణతో రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# అమెరికా తో చేసుకున్న వాణిజ్య ఒప్పంధాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధానీ కేసు మరియు ఎప్స్టీన్ ఫైల్స్ యెక్కడ బయటాకు వస్తాయో అని అమెరికా తో చేసుకున్న వాణిజ్య ఒప్పంధం నీ వెంటేనే రాద్దు చేసుకోవాలని కోరుతు మా ప్రియతమ నేత పి సి సి అధ్యాక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అబిడ్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వరకు నిరసన కార్యక్రమం చేయటం జరిగింది ఈ కార్యక్రమములో ఖైరతాబాద్ డి సి సి అధ్యాక్షులు మోత రోహిత్ ముధిరాజ్ నాయకత్వములో గోషమహల్ ఖైరతాబాద్ నాంపల్లి అంబర్‌పేట్ మరియూ కార్వాన్ నియోజకవర్గంలో నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియూ కార్యకర్తలు బారిగా తరలి వచ్చారు గోషామహల్ నియోజకవర్గం నాయకులు కన్ను పహెల్వాన్ శ్యామ్ సింగ్ పి చంద్ర మోహన్ యాదవ్ ముంద్రాయి శ్రీనివాస్ దాసరి రాజ్ కుమార్ r a వినోద్ కుమార్ రోజీ మేరీ సత్యం గౌడ్ ,నర్సింగ్ నేత , షా మొహమ్మద్ ఆరీఫ్,లడ్డూ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 14 పార్లమెంటు ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అవమానించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీల తీరును ఖండిస్తూ, బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎదుట పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో రాంచందర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ భవనం ప్రవేశద్వారం వద్ద ఎటువంటి సమావేశాలు నిర్వహించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ..., వాటిని పూర్తిగా పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ భవనం మెట్లపై కూర్చొని టీ తాగుతూ, పిక్నిక్ స్పాట్ లా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటిదని, అక్కడ ప్రజాసమస్యలపై చర్చలు జరగాలని, ప్రభుత్వ దృష్టికి ప్రజల సమస్యలను తీసుకువెళ్లే అత్యంత గౌరవనీయమైన వేదికగా దాన్ని చూడాలని పేర్కొన్నారు. అలాంటి స్థలాన్ని పిక్నిక్ స్పాట్‌లా మార్చి, జోకులు వేసుకుంటూ, కాలుమీద కాలు వేసుకుని వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని విమర్శించారు.సభలో చర్చించే దమ్ము లేదు.. బయట నిబంధనలు పాటించే ఓపిక లేదు. రాహుల్ గాంధీకి పార్లమెంట్ అంటే పిక్నిక్ స్పాట్‌గా మారింది. ఇది ప్రజాస్వామ్య దేవాలయాన్ని అవమానించడమే" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఎల్పీజీ కొరత ఉందంటూ కాంగ్రెస్ ఒకవైపు అబద్ధాలు ప్రచారం చేస్తోందని, అదే సమయంలో కేంద్ర మంత్రి... పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని లెక్కలతో వివరణ ఇచ్చిన తర్వాత కూడా సమాధానం వినకుండా బయటకు వచ్చి, సస్పెండ్ అయిన ఎంపీలతో కలిసి పార్లమెంటు ఆవరణలో టీ తాగుతూ, బిస్కెట్లు తింటూ పార్లమెంటరీ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమేనని అన్నారు.ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రతిపక్ష పార్టీలకూ అంతే బాధ్యత ఉండాలని, కానీ కాంగ్రెస్ ఆ బాధ్యతను విస్మరిస్తోందని విమర్శించారు.గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారు బాధ్యతాయుత నాయకత్వంతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన అటల్ బిహారీ వాజ్ పేయి గారిని యునైటెడ్ నేషన్స్ సమావేశాలకు పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ఆ విలువలను పూర్తిగా విస్మరించిందని అన్నారు.స్పీకర్ విధించిన నిబంధనలను పట్టించుకోకుండా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ మెట్లపై కూర్చొని టీ తాగడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. భారత ప్రజలను అవమానించిన ఈ చర్యకు నిరసనగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు.

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 14 డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ప్రాంతంలో ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్‌లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. సొసైటీ ఎగ్జిక్యూటి మెంబెర్ జి. మాధవి నేత్రుత్వం లో జరిగిన ఈ కార్యక్రమంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు మరియు పంటి (దంత) సమస్యలకు సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించారు. అవసరమైన వైద్య సలహాలు అందజేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను వివిధ




ప్రాంతాల్లో నిరంతరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య బృందం మరియు వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# 'కవితక్క' కు తెలంగాణ ఉద్యమకారుడు 'బుడిగె సోమయ్య' జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 14 ;తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు 'కల్వకుంట్ల కవితక్క' జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుడు, సంఘ సేవకుడు 'బుడిగె సోమయ్య' ఆమెను కలిసి పూల బోకె ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కవితక్క భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరింత ప్రజాసేవ చేయాలని బుడిగె సోమయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ మరియు సీతాఫల్ మండి నాయకులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరత.. తమిళనాడు సర్కార్ కీలక నిర్ణయం విద్యుత్ యూనిట్‌పై 2 రూపాయలు సబ్సిడీ



చెన్నై మార్చ్ 14 దేశంలో ఏర్పడిన వంట గ్యాస్ సిలిండర్ల సంక్షోభంపై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ కొరతతో తమిళనాడులో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఈ క్రమంలో ప్రజలపై కొంత భారాన్ని తగ్గించాలని.. ఇందులో భాగంగా విద్యుత్ పై సబ్సిడి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా యూనిట్‌పై 2 రూపాయలు సబ్సిడీని ప్రకటించింది. LPG నుండి విద్యుత్ స్టవ్‌లకు మారే రెస్టారెంట్లు, టీ దుకాణాలు, క్లౌడ్ కిచెన్‌లు, ఇతర ఆహార తయారీ కేంద్రాలకు యూనిట్‌కు రూ.2 చొప్పున రాయితీని ఇవ్వనున్నట్లు వెల్లడించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వాణిజ్య అవసరాల కోసం న్రా+ వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు అమల్లో ఉన్నంత కాలం తమిళనాడులో ఈ రాయితీ వర్తించనుంది.

# భార్య ఉరివేసుకుంటుంటే ఆమెను ఆపాల్సింది పోయి నవ్వుతూ ఎంజాయ్ చేశాడో భర్త



వైఎస్ఆర్ కడప మార్చ్ 14 ;భార్య ఉరివేసుకుంటుంటే ఆమెను ఆపాల్సింది పోయి నవ్వుతూ ఎంజాయ్ చేశాడో భర్త. పైగా "కృష్ణా.. అలా కాదు.. సరిగ్గా ఉరివేసుకో" అని ఆమెను మరింత రెచ్చగొడుతూ వీడియో తీశాడు. కుటుంబ కలహాలతో తనను బెదిరించడానికే ఇలా చేస్తుందని సరదాగా తీసుకుని భర్త ఈ పనిచేశాడు. కానీ అనుకోకుండా ఉచ్చు బిగియడంతో నిజంగానే ఆమె ప్రాణాలు పోయాయి. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఒంగోలుకు చెందిన శ్రీరాం శ్రీనివాసులు వైఎస్ఆర్ కడప జిల్లా నందలూరు మండలంలో లోకోపైలట్‌గా పనిచేస్తున్నాడు. పదేళ్ల క్రితం అతని భార్య చనిపోయింది. దీంతో 2016లో నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి(30)ని ప్రేమించి రెండో పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. రాజంపేట మండలం బోయినపల్లిలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. శ్రీనివాసులుకు మద్యం అలవాటు ఉండటంతో తరచూ వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆ కలహాలతో జీవితంపై విరక్తి పెంచుకున్న కృష్ణవేణి.. చనిపోతానని కొంతకాలంగా బెదిరిస్తూ వస్తుంది.ఈ క్రమంలోనే గురువారం మరోసారి గొడవలు జరగడంతో గదిలోకి వెళ్లిన కృష్ణవేణి.. తలుపుకు గడియ పెట్టుకుని చనిపోతానని బెదిరించింది. రూమ్‌లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంటుండగా.. శ్రీరాం శ్రీనివాసులు వీడియో కూడా తీయసాగాడు. అయితే ఎప్పటిలాగే కృష్ణవేణి బెదిరిస్తుందని లైట్ తీసుకున్నాడు. " కృష్ణా సరిగ్గా ఉరేసుకో" అంటూ నవ్వుతూ సలహాలు కూడా ఇచ్చాడు. దీంతో కృష్ణవేణి మంచంపై నుంచి దిగుతుండగా పొరపాటున చీర ఉచ్చు బిగుసుకుంది. తలుపు తీసేందుకు భర్త ఎంత ప్రయత్నించినా గడియరాలేదు.ఈ క్రమంలోనే శ్రీనివాసులు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు కంగారుగా ఇంట్లోకి వచ్చారు. విషయం తెలుసుకుని.. తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లేసరికి ఆమె మృతి చెందింది. దీనికి సంబంధించిన వీడియో శుక్రవారం వెలుగులోకి రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, శ్రీనివాసులు మొదటి భార్య కూడా వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లుగా సమాచారం.

# పెళ్లికి నిరాకరించిందని ఓ యువతికి ఎయిడ్స్ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించిన యువకుడు



హైదరాబాద్ మార్చ్ 14 ;హైదరాబాద్ శివారులోని పోచారంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. తనతో పెళ్లికి నిరాకరించిందని ఓ యువతికి ఎయిడ్స్ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించాడు. రాజు వెడ్స్ రాంబాయి సినిమా తరహాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. పోచారం పరిధికి చెందిన మనోహర్ యువకుడు ఎయిడ్స్ బాధితుడు. మనోహర్‌తో అతని తల్లిదండ్రులకు కూడా ఎయిడ్స్ ఉంది. ఈ విషయాన్ని దాచి ఓ యువతితో వివాహానికి సిద్ధపడ్డాడు. అయితే ఎయిడ్స్ ఉందని తేలడంతో ఆ పెళ్లికి యువతి నిరాకరించింది. దీంతో సదరు యువతిపై మనోహర్ కక్ష పెంచుకున్నాడు.ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీన యువతి ఇంటికి మనోహర్ వెళ్లాడు. తనతో పెళ్లికి ఒప్పుకోవాలని ఒత్తడి చేశాడు. కానీ అందుకు యువతి నిరాకరించింది. దీంతో ఆమెపై కక్షతో తన రక్షంతో కూడిన ఇంజెక్షన్‌ను ఆమెకు బలవంతంగా ఎక్కించాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో

# పిల్లలను చెరువులోకి తోసి తల్లి ఆత్మహత్య ..కర్నూలు జిల్లాలో దారుణం



అమరావతి మార్చ్ 14 ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. కుటుంబకలహాలతో ఓ తల్లి ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకుంది. శనివారం ఉందయం కర్నూలు సమీపంలోని గార్గేయపురం రాజేశ్వరి(35) అనే వివాహిత తన ఇద్దరు కుమారులు అబ్రహం(3),సుకుమార్(6)ను చెరువు లోకి తోసి తానూ దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం....

### మార్చి 15 నుంచి ద్వితీయ,నాల్గవ,ఆరవ సెమిస్టర్ తరగతులు...
### ఆదివారాలు,రెండవ శనివారాల్లో క్లాసులు నిర్వహణ...
### విద్యార్థులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచన...

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ద్వితీయ, నాల్గవ మరియు ఆరవ సెమిస్టర్ తరగతులు ఈ నెల15వ తేదీ ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎం. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇకపై ప్రతి ఆదివారం మరియు రెండవ శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు.మరింత సమాచారం కోసం అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలోసంప్రదించాలని సూచించారు.





# పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థుల విజ్ఞాన--వినోద పర్యటన...

### పిల్లలమర్రి పర్యాటక కేంద్రం,సైన్స్ మ్యూజియం సందర్శన...
### మయూరి పార్క్‌లో విద్యార్థుల సందడి...
### చదువుతో పాటు విజ్ఞానం, వినోదం లక్ష్యంగా పర్యటన...

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు విజ్ఞాన మరియు వినోద పర్యటనకు వెళ్లినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శృతి తెలిపారు. ఈ సందర్భంగా నాలుగో,ఐదో,ఆరవ తరగతులకు చెందిన విద్యార్థులు మహబూబ్‌నగర్ లోని పిల్లలమర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. అనంతరంమహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియాన్ని కూడా వీక్షించారు.తర్వాత మయూరి పార్క్‌ను సందర్శించి విద్యార్థులు ఆనందంగా గడిపారు. విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం మరియు వినోదం అందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నగరంలో ఫైర్ సేఫ్టీ పై ప్రత్యేక తనిఖీలు
## -252 భవనాల పరిశీలన












**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, 14 మార్చి 2026: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఫైర్ సేఫ్టీచర్యలను సమీక్షిస్తూ జీహెచ్ఎంసీప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ తనిఖీలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నగరంలోని ఆరు జోన్లలో నిర్వహించారు.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మొత్తం 252 భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న వాణిజ్యసముదాయాల్లో ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటిస్తున్నారా అనే విషయాన్ని అధికారులు సమీక్షించారు.

తనిఖీల సందర్భంగా భవనాల్లో అమలులో ఉన్న ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, భవన యజమానులు, నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్లార్‌లలో ప్రమాదకర పదార్థాలు నిల్వ ఉంచుతున్నారా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు.

ఎక్కడైనా ప్రమాదకర పదార్థాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే వాటిని తొలగించాలని యజమానులు, నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు.

అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం లేదా పనిచేయని పరిస్థితుల్లో ఉన్న చోట్ల వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని లేదా మరమ్మతులు చేయాలని లేఖలు జారీ చేశారు.తనిఖీలలో చాలా వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నట్లు గుర్తించగా, కొన్నిచోట్ల లోపాలు కనిపించాయి. అలాంటి భవనాలను ఫాలోఅప్ చేస్తూ నిబంధనలకు అనుగుణంగా అగ్ని భద్రత చర్యలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నగరంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు మరియు ఫైర్ సేఫ్టీ కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు.

# రంజాన్ మాసం క్రమశిక్షణ దానగుణం సహనం
## రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు









**ఖమ్మం ప్రతినిధి మార్చి 14 (ప్రజాబలం)** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ శ్రీనివాస్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రెవెన్యూ, హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు

ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి విజయకుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, కొనిదెన శ్రీనివాసరావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, షేక్ అస్లాం, సయ్యద్ జిలాని, ఏమే హలీం ఎండి ముజాహిద్ ఏం ఏ గౌస్ , తాజుద్దీన్, జహీరుద్దీన్ , జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, , పరిశిక పుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్సూర్ శ్రీ వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు

# ఉగాదికి పట్టాభిషేకమా...

తిరుపతి, మార్చి 14, ప్రస్తుతం ఏపీలో ఉగాది పై చర్చ సాగుతోంది. ఆరోజు ఏపీ రాజకీయాలను షేక్ చేసేలా పలు నిర్ణయాలు ఉంటాయని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా అధికార పగ్గాల మార్పు గురించి రాష్ట్రమంతటా జోరుగా చర్చ జరుగుతోంది. సీఎం పీఠంపై లోకేష్ ను కూర్చోబెడతారు అనే ప్రచారం ఒకటి ఉంది. అయితే ఇది సాధ్యం కాకపోవచ్చు కానీ.. మంత్రివర్గంలో భారీ మార్పులు చేసే అవకాశం మాత్రం కనిపిస్తోంది. ముఖ్యంగా లోకేష్ టీం ను రాష్ట్ర మంత్రివర్గంలోకి తెస్తారన్న ప్రచారం మాత్రం పతాక స్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే దీనిపై స్పష్టమైన సంకేతాలు టిడిపి శ్రేణులకు వచ్చినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో మార్పులకు సీఎం చంద్రబాబు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు మాత్రం సమాచారం. లోకేష్ కీలక బాధ్యతలపై అనేక రకాల చర్చలు జరుగుతుండగా.. బిజెపితో పాటు జనసేన స్పందన ఎలా ఉంటుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్. అయితే గతానికి భిన్నంగా లోకేష్ పై ఉన్న అభిప్రాయం బిజెపికి మారింది. లోకేష్ నాయకత్వాన్ని బిజెపి ప్రోత్సహించే అవకాశం ఉంది. ఎందుకంటే రాష్ట్ర రాజకీయాల్లో వారసత్వ మార్పులు జరిగినప్పుడు తమ పార్టీకి కూడా ఎదిగే అవకాశం దొరుకుతుందని బిజెపి లెక్కలు వేసుకుంటుంది.. బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచి తమ ఉనికిని చాటుకున్నట్లే.. ఇక్కడ కూడా అదే ఆలోచన చేసే అవకాశం ఉంది.రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కానీ బలమైన ఓటు బ్యాంకుతో పటిష్ట స్థితిలోనే ఉంది. అందుకే కూటమి పార్టీలు చాలా జాగ్రత్తగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. అయితే ఇప్పటికిప్పుడు లోకేష్ పట్టాభిషేకం ఉండకపోవచ్చు. ముందుగా లోకేష్ టీం తో పటిష్ట పరుస్తారు. తరువాతే లోకేష్ ను ప్రమోట్ చేస్తారు. అయితే ఇప్పట్లో చంద్రబాబును మార్చే అవకాశం లేదు. అయితే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే కాబోలు. అయితే కచ్చితంగా మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఓ అయిదుగురు వరకు మంత్రులు మార్పు చేస్తారని మాత్రం పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ ఉంది. ఏదిఏమైనా ఏపీలో మాత్రం ఉగాది పర్వదినం హాట్ టాపిక్ గా ఉంది. మరి ఎటువంటి సంచలనాలు నమోదు అవుతాయో చూడాలి.

## టూ టైర్ సిటీల్లో అక్రమ సంబంధాలు

హైదరాబాద్, మార్చి 14, భారతదేశంలో మారుతున్న జీవనశైలికి తగ్గట్టుగానే సంబంధాల విషయంలో కూడా సంచలన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ప్రముఖ డేటింగ్ ప్లాట్‌ఫామ్ ఆష్లే మాడిసన్ విడుదల చేసిన నివేదిక భారతీయుల వ్యక్తిగత సంబంధాలపై విస్తుపోయే నిజాలను వెలుగులోకి తెచ్చింది. ఒకప్పుడు కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన వివాహేతర సంబంధాలు, ఇప్పుడు ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా వేగంగా విస్తరిస్తున్నాయని ఈ సర్వే స్పష్టం చేసింది.ఆలయాలకు, పట్టు చీరలకు ప్రసిద్ధి చెందిన తమిళనాడులోని కాంచీపురం ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత ఏడాది 17వ స్థానంలో ఉన్న ఈ నగరం.. కేవలం ఒక్క సంవత్సరంలోనే మొదటి స్థానానికి చేరుకుంది. చిన్న పట్టణాల్లో కూడా డేటింగ్ యాప్‌ల వినియోగం ఏ స్థాయిలో పెరుగుతుందో చెప్పడానికి ఇదొక నిదర్శనం.దేశ రాజధాని ప్రాంతం ఈ ప్లాట్‌ఫామ్ వినియోగంలో భారీ రికార్డులను నమోదు చేసింది. సెంట్రల్ ఢిల్లీ రెండవ స్థానంలో ఉండగా, టాప్ 20 జాబితాలో ఢిల్లీకి చెందిన 9 ప్రాంతాలు చోటు సంపాదించుకున్నాయి. గురుగ్రామ్, నోయిడా, ఘజియాబాద్ వంటి నగరాలు కూడా ముందంజలో ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే దేశ ఆర్థిక రాజధాని ముంబై ఈసారి టాప్ 20 నగరాల జాబితాలో లేకపోవడం గమనార్హం.కాంచీపురం, ఢిల్లీ తర్వాత వరుసగా గురుగ్రామ్, గౌతమ్ బుద్ధ నగర్, డెహ్రాడూన్, పూణే, బెంగళూరు, చండీగఢ్, లక్నో, కోల్‌కతా, హైదరాబాద్ వంటి నగరాలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఇందులో హైదరాబాద్ 11వ స్థానంలో ఉంది. వివాహేతర సంబంధాలను అంగీకరించే వ్యక్తుల రేటు భారత్, బ్రెజిల్‌లో అత్యధికంగా ఉందని, దాదాపు 53శాతం మంది భారతీయులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో ఇటువంటి సంబంధాల్లో పాల్గొన్నారని సర్వే పేర్కొంది.

ఎందుకు పెరుగుతున్నాయి..?

ఈ పెరుగుదల వెనుక సామాజిక, మానసిక కారణాలు ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.పని ఒత్తిడి: సుదీర్ఘ పని గంటల వల్ల భాగస్వాముల మధ్య సమయం తగ్గడం.భావోద్వేగ దూరం: సంబంధాల్లో పెరిగిన కమ్యూనికేషన్ గ్యాప్.ఆన్‌లైన్ ప్రైవసీ: డేటింగ్ యాప్‌లు అందించే గోప్యత వల్ల వ్యక్తులు ఇతరులతో రహస్యంగా కనెక్ట్ అవ్వడం సులభమైంది.వ్యక్తిగత స్వేచ్ఛ: ఆధునిక జీవనశైలిలో వ్యక్తిగత స్వేచ్ఛకు ఇస్తున్న ప్రాధాన్యత కూడా ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది.మొత్తానికి.. ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన ఈ ధోరణి ఇప్పుడు చిన్న నగరాలకు కూడా పాకిపోవడం సమాజంలో మారుతున్న విలువలకు అద్దం పడుతోంది.

# కాంగ్రెస్ ది మూసి సుందరీకరణ కాదు...మూసి భూముల ఆక్రమణ పథకం – బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజలకు నష్టం లేకుండా మూసిని సుందరీకరించవచ్చు

మా ప్రభుత్వం గతంలో ఆరు కిలోమీటర్లు అభివృద్ధి చేసింది

ఒక్క ఇంటిని కూడా కూల్చకుండా ఆరు కిలోమీటర్లు నాగోల్ లో అభివృద్ధి చేసింది

గత ప్రభుత్వం 16,000 కోట్లతో...ఎక్స్ప్రెస్ వే రహదారితోపాటు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసింది

కాంగ్రెస్ అవినీతి కోసమే లక్షన్నరకోట్లతో మూసి ప్రణాళికను తెరపైకి తెచ్చింది

వేలమంది ఇల్లు కూల్చి వాటి పునాదులపై మూసి ప్రణాళిక అంటే ఒప్పుకోము

మూసికి వ్యతిరేకం కాదు కానీ మూసి ప్రాజెక్టులో జరిగే అవినీతిని...ప్రజల ఇండ్లకుల్చివేతను తప్పకుండా అడ్డుకుంటాం


మూసి ప్రాజెక్టు పేరుతో లక్షన్నరకోట్ల భూములపై రేవంత్ రెడ్డి కన్ను


మూసిని మురికి కూపంగా మార్చిందే కాంగ్రెస్

కాంగ్రెస్ ముక్కు నేలకి రాసి ప్రజలకు క్షమాపణ చెప్పి తన పాపం కడుక్కోవాలి

మూసి పేరుతో 3300 ఎకరాల భూమిని సేకరించే... లక్షన్నర కోట్ల రూపాయల విలువైన భూములపై రేవంత్ రెడ్డి కన్నేశాడు

హిమాయత్ సాగర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ "మూసీ పునరుజ్జీవం – పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్" కార్యక్రమం






హిమాయత్ సాగర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ "మూసీ పునరుజ్జీవం – పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ?16,000 కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇప్పటికే ఉప్పల్, నాగోల్ ప్రాంతాల్లో 6 కిలోమీటర్ల మేర విజయవంతంగా అభివృద్ధి చేశామని వివరించారు. అయితే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అంచనాలతో సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ విధ్వంసానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు. ఎలాంటి డీటెయిల్స్ ప్లానింగ్ రిపోర్టు లేకుండా...సోషల్ ఇంఫాక్ట్ స్టడీ...ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ స్టడీ వంటి నివేదికలు, ప్రజలతో ఎలాంటి చర్చలు లేకుండా వేలమంది ఇండ్లను కూలగొడతామని భయాందోళనకు గురిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చట్టాలను...ఇతర నిబంధనలను అన్నింటినీ పాతర వేసి వేలకోట్ల అవినీతికి తెగబడుతున్నది అని విమర్శించారు. అభివృద్ధికి మేము ఏమాత్రం వ్యతిరేకం కాదు అని...అవినీతికి కాంగ్రెస్ పార్టీ భూదాహానికి రేవంత్ రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళికలకు మాత్రం వ్యతిరేకమని కేటీఆర్ అన్నారు.

కచ్చితంగా రేవంత్ రెడ్డి అవినీతిని అడ్డుకుంటాము...పార్టీలకు అతీతంగా హైదరాబాద్ నగర ప్రజలను కాపాడుకుంటాము...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు పరంగా పెట్టి వందల ఉద్యమాలు చేసి సాధించుకున్న భూమి పుత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎదుర్కొంటామని కేటీఆర్ తెలిపారు. బాధితుల వెంట కచ్చితంగా భారత రాష్ట్ర సమితి ఉంటుంది...ప్రతి ఒక్క ప్రాంతానికి పార్టీ నేతలు పార్టీ శ్రేణులు వచ్చి మరి నిలబడతామన్నారు. ఒక రెండు సంవత్సరాల పాటు మూసి బాధితులు సమిష్టిగా కలిసికట్టుగా ప్రభుత్వం పైన పోరాడితే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బుల్డోజర్ రాజ్యాన్ని పారదోలి ప్రతి ఒక్కరి ఇళ్లను భూములను కాపాడుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఇచ్చిన హామీలకు అభివృద్ధికి డబ్బులు లేవు, విపరీతంగా అప్పులు ఉన్నాయని చెబుతున్న రేవంత్ రెడ్డి మూసి కోసం వేల కోట్లు ఖర్చు పెడతా అంటున్నారు. లక్షన్నర కోట్ల రూపాయలతో మూసిని అభివృద్ధి చేస్తామంటున్నారు.

అందాల పోటీలకు ఫుట్‌బాల్ ఆటలకి వందల కోట్లు ఖర్చు పెడుతూ, మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె లెక్క రేవంత్ రెడ్డి తీరు తయారైంది.

గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా నదుల నీటి వినియోగం ప్రాజెక్టుల నిర్మాణం గురించి వివరిస్తే, రేవంత్ రెడ్డి పిపిటి ద్వారా ఎవరి ఇల్లు ఎట్లా కూలగొట్టాలి, ఎవరి భూములు ఎట్లా లాక్కోవాలి అనే విధ్వంసం గురించి పిపిటి ఇచ్చాడు.

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి స్టార్ హోటల్లో రేవంత్ రెడ్డి పిపిటి ఇస్తే, మూసిని ఎలా అభివృద్ధి చేయవచ్చో బాధితులతో కలిసి బాధితుల పక్షాన ఈరోజు మేము వివరిస్తున్నాము.

ఒక్క ఇల్లు కూలగొట్టకుండా గత ప్రభుత్వం ఆరు కిలోమీటర్ల మూసిని విజయవంతంగా అభివృద్ధి చేసింది.

నిజాం కట్టించిన అద్భుతమైన జంట జలాశయాలను ఖరాబ్ చేసింది కాంగ్రెస్ పార్టీనే. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాల పాలన ఫలితంగానే మూసి సర్వనాశనం అయింది.

గతంలో మూసిని మురికి కుప్పగా మార్చిన పాపానికి ప్రజలకు క్షమాపణ చెప్పి పాపాన్ని కడుక్కోండి రేవంత్ రెడ్డి.

నమామి గంగే కి ఖర్చు 42 వేల కోట్లు. వందల కిలోమీటర్ల నమామి గంగే కి ఖర్చు కేవలం 42 వేల కోట్లు అయితే, 55 కిలోమీటర్ల మూసీకి లక్షన్నర కోట్లు ఎందుకు ఖర్చవుతుందనే మా ప్రశ్నకు రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

ఈ రాష్ట్రాన్ని, ఈ నగరాన్ని ప్రేమించే పార్టీగా, వ్యక్తులుగా మూసీ అభివృద్ధిని ఏమాత్రం అడ్డుకోము.

కానీ కేవలం మూసీ పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దోచుకుంటామంటే ఖచ్చితంగా అడ్డుకుంటాము.

రేవంత్ రెడ్డి వ్యవహారం చూస్తుంటే మూసీ కోసం కాకుండా, మూసీ పక్కన ఉన్న భూముల కోసం పనిచేస్తున్నాడు. రేవంత్ రెడ్డి స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే తప్పేమిటి అని అంటున్నారు.

గాంధీ గారి విగ్రహం పెడతా అంటున్న రేవంత్ రెడ్డి, గాంధీ మునిమనువడు తుషార్ గాంధీ ఆయన పేరుతో మూసీలో దోపిడీ చేయవద్దని విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. కేవలం ఎవరు అడ్డుకోవద్దని మహాత్మా గాంధీ విగ్రహాన్ని రేవంత్ రెడ్డి పెట్టే కుట్ర చేస్తున్నాడు.

మూసీ అంశంలో మా పార్టీది మానవీయ కోణంలో అభివృద్ధి చేసే కార్యక్రమం.

మేము మూసీలో ఒక్కరికి కూడా ఇబ్బంది జరగకుండా నాగోల్ వద్ద అభివృద్ధి చేశాము. దీంతోపాటు బేగంపేట, గండిపేట వంటి అనేక చోట్ల అభివృద్ధి చేశాము, కానీ కాంగ్రెస్ మాదిరి ప్రచారం చేసుకోలేకపోయాము. కానీ ఎలాంటి పని చేయకుండానే మూసీ విషయంలో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా ప్రచారం చేసుకుంటున్నది.

ప్రజల ఇళ్లను కూగొట్టాలని మా పార్టీ ఏనాడు మూసి అభివృద్ధి ప్రణాళికలో భావించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇండ్లను కూలగొట్టి మూసి ప్రణాళికను తయారుచేసింది. ప్రజల ఇండ్లను కూల్చి వాటి పునాదుల పైన మూసి ప్రాజెక్టు కట్టడం అన్యాయం

కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 తర్వాత కేసీఆర్ గారి సూచన మేరకు ఇల్లు కూల్చకుండా మూసిని ఎలా అభివృద్ధి పరచవచ్చో ప్రయత్నం ప్రారంభించాము.

అందుకే ఒక ఇంటర్నేషనల్ డిజైన్ కాంపిటీషన్ పెట్టి ప్రజలకి నష్టం లేకుండా మూసిని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము.

పైగా ప్రజలకు నష్టం లేకుండా ఉప్పల్ మరియు నాగోల్ ప్రాంతంలో సుమారు ఆరు కిలోమీటర్ల ప్రాంతాన్ని విజయవంతంగా మూసిని అభివృద్ధి పరిచాము.

మూసీ అభివృద్ధిలో భాగంగా మూసీకి ఓఆర్ఆర్ (ా==) నుంచి ఓఆర్ఆర్ వరకి ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంతో పాటు, మూసీలో మురికిని మొత్తం తీసివేసేలా ఎస్టీపీల (ూా) నిర్మాణాన్ని కోసం ప్రణాళిక రూపొందించి, ఆ మేరకు 3,800 కోట్ల రూపాయలకు పైగా నిధులతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించాము. వీటిని నిర్మాణం పూర్తి అవుతే ఒక్క చుక్క కూడా మురికి నీరు మూసి లోకి చేరదు.

దీంతోపాటు గోదావరి నుంచి నీళ్లు తీసుకువచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మూసీలోకి మంచినీళ్లను వదలాలని ప్రణాళిక సిద్ధం చేశాము. దానికోసం కేవలం 1100 కోట్ల రూపాయలతో కొండపోచమ్మ నుంచి నీళ్లు తీసుకు వచ్చే అవకాశం ఉంది. కానీ ఇదే కార్యక్రమానికి అనేక రెట్లు అంచనాలు 10 వేల కోట్లకి పెంచి రేవంత్ రెడ్డి కొత్త ప్లాన్ ద్వారా కరప్షన్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు.

వరద నీటిని అడ్డుకోవడం కోసం ఎస్ఎన్డిపి (ాచీఙూ) అనే ఒక ప్రత్యేక పథకాన్ని కూడా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాము. దీంతోపాటు మూసీలో చెక్ డ్యామ్‌లు, మూసీ పైన బ్రిడ్జిల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాము. వాక్ వే లు, సైక్లింగ్ ట్రాక్లు పార్కులు ఇలా అన్నింటిని గత ప్రభుత్వ ప్రణాళికలో పొందుపరిచాము.

ఇవన్నీ కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాకు వచ్చిన అంచనా వ్యయం కేవలం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇవన్నీ పక్కన పెట్టి లక్షల కోట్ల రూపాయల ఖర్చు మూసీ పైన పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ పేరు చెప్పి ప్రజలను భయపెట్టి వారి ఇళ్లను కూలుస్తోంది. కేవలం డబ్బులు ఉన్న వాళ్లకే బఫర్ జోన్లు ఉంటాయా? రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డికుంట బఫర్ జోన్‌లో ఉన్నది కదా, దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు? వాళ్ళ సోదరుడి ఇల్లు హైదరాబాద్‌లో బఫర్ జోన్‌లో ఉంది. మంత్రుల ఫామ్ హౌస్‌లు, ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నా ఎందుకు వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

20 ఏళ్ల కింద కట్టుకున్న అపార్ట్‌మెంట్‌లను, ఇళ్లను కూలగొడతా అంటున్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు మూసీ బఫర్ జోన్‌లో కడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థల అపార్ట్‌మెంట్‌లను మాత్రం ముట్టుకోనని చెబుతున్నాడు.

ఇప్పుడు బఫర్ జోన్ లో ఉన్న వాటిని కులగొట్టి తిరిగి అవే బఫర్ జోన్లో భారీ భవనాలు కడతా అంటున్నారు

కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3,300 ఎకరాల భూమి పైన కన్నేసి మూసీ ప్రణాళికను తెరపైకి తీసుకువచ్చారు. ఈ మొత్తం భూముల విలువ ?1,50,000 కోట్లు. ఈ ?1,50,000 కోట్ల పేదల భూముల కోసమే రేవంత్ రెడ్డి ఈ రియల్ ఎస్టేట్ వ్యాపార ఆధారిత మూసీని రూపొందిస్తున్నారు.

ఒక్క డిజైన్ చేసే కంపెనీకే ?160 కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి ఇచ్చారంటే ఎంత అవినీతి జరుగుతున్నదో అర్థం చేసుకోండి. జీరో విలువ మూసీ బాధితుల ఇళ్లకు ఉందని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు దిగవద్దని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాము.

దీనితో పాటు రాష్ట్రంలో ఎవరికైనా జీరో విలువ ఉన్నది అంటే అది ముమ్మాటికీ రేవంత్ రెడ్డికే అని కేటీఆర్ అన్నారు.

కేవలం ఒకటి రెండు అపార్ట్‌మెంట్ వాసులకు ఇళ్లు కట్టించి తగిన స్థలం ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డి, అదే సూత్రం అదే న్యాయం అందరు బాధితులకు వర్తింపజేస్తారా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

రేవంత్ రెడ్డికి తన కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిన 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన పరిహారం ఎంతో అనే అంశం పైన అవగాహన కూడా లేదు.

ఎవరికీ నష్టం లేకుండా మూసీని అభివృద్ధి చేసే గత ప్రభుత్వ ప్రణాళిక రేవంత్ రెడ్డి దగ్గర ఉన్నది. దాన్ని చూసి తక్కువ ఖర్చుతో మూసీని అభివృద్ధి చేయవచ్చు.

కేవలం ?16,000 కోట్లతో 57 కిలోమీటర్ల మూసీని అభివృద్ధి చేయవచ్చు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రణాళికను ముందుకు తీసుకుపోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన మూసి బాధితులు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికల పైన ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. దశాబ్దాల నుంచి స్థిరపడి జీవనం సాగిస్తున్న మా బతుకులను ఆగం చేయవద్దు అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బిఆర్ఎస్ పార్టీ మాకు అండగా ఉండాలని కోరారు..

ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు విప్ వివేకానంద గౌడ్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని బాధితుల పక్షాన నిలిచారు.

# చరిత్ర సృష్టించిన తెలంగాణ విద్యుత్ శాఖ విద్యుత్ వినియోగంలో ఆల్ టైమ్ రికార్డ్

ఈ నెల 13న ఒక్క రోజే 341 మిలియన్ యూనిట్ల సరఫరా

భవిష్యత్ అవసరాలకు సిద్దంగా ఉన్నాం

విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్, మార్చి 14, 2026తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు (వీఖ) విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13, 2026 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది.

మార్చి 13, 2026న తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున రాష్ట్రం 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు అయిన 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ (20.03.2025) కంటే ఎక్కువ.

ఉష్ణోగ్రతలు పెరగడం మరియు వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం మరియు గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి.

భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ

రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం మరియు సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ మరియు సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది.

ఈ అధిక డిమాండ్ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించినందుకు రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థల సిబ్బందిని గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

# 16న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్

న్యూఢిల్లీ, మార్చి 14,(న్యూస్ పల్స్) దేశంలోని అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలతో సహా కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో త్వరలోనే అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను సోమవారం ఈసీ ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తైంది. బెంగాల్ మినహా మిగిలిన రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాల కూడా విడుదలైంది.నేడో, రేపో బెంగాల్ ఓటర్ల తుది జాబితా కూడా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లపై ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇతర అధికారులు పర్యటించారు. ఈ దఫా పశ్చిమబెంగాల్ ఎన్నికలకు సంబంధించి మరిన్ని చర్యలు తీసుకోబోతున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు.అయితే 2021లో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 294 నియోజకవర్గాలకు గాను 160 మంది సాధారణ పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించగా ఆ సంఖ్యను ఈ సారి పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న మొత్తం 294 నియోజకవర్గాలకు నియోజకవర్గానికి ఒక సాధారణ పరిశీలకుడిని నియమిస్తున్నట్టు సమాచారం. అలాగే మరింత మంది పోలీసు వ్యయ పరిశీలకులను నియమించనున్న కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అయితే ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసే ముందు స్థానిక పండుగల్ని పరిగణనలోకి తీసుకోవాలని పలు రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాయి

## దొంగిలించిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు




మహబూబ్‌నగర్ జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలోని కొత్తూరు, మిడ్జిల్ గ్రామాలలో ఇటీవల చోరీకి గురైన రెండు ట్రాక్టర్లను పోలీసులు కేవలం ఒకే రోజులో రికవరీ చేసి రైతులకు అప్పగించారు. ఈ సంఘటనతో ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత బలపడింది. మిడ్జిల్ పోలీస్ టీమ్ చూపిన అంకితభావం, టీమ్ వర్క్ ప్రశంసనీయం. ఎస్సై శివనాగేశ్వర నాయుడు బృందం ఈ రికవరీని సాధించింది. వారి పనితీరును డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

## శక్తివంతంగా మారుతున్న తెలంగాణ జాగృతి

హైదరాబాద్, మార్చి 14, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నేతలు ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కొంత తడబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తాము ఇంకా సమర్థవంతమైన ప్రతిపక్షంగా మారలేకపోతున్నాం అని గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అయితే, సరిగ్గా ఇక్కడే కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో రాజకీయ దూకుడు పెంచారు. బీఆర్ఎస్ పార్టీ కంటే వేగంగా ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై స్పందిస్తూ, ప్రజల్లోకి దూసుకుపోతున్నారు.ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత చేసిన పోరాటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణం ?వుతోంది. నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడటం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

బీఆర్ఎస్ కేడర్ అంతా స్తబ్దుగా ఉన్న తరుణంలో, ఆమె నేరుగా గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వడం ద్వారా అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు ప్రజల్లో ఆమెపై సానుభూతి , మద్దతు పెరుగడానికి కారణం అయింది.ఢిల్లీ లిక్కర్ కేసు నుండి విముక్తి పొందిన కవిత తెలంగాణ జాగృతి వేదికగా తన రాజకీయ పునరాగమనాన్ని అత్యంత శక్తివంతంగా చాటుకుంటున్నారు. తనను పార్టీ నుండి పంపేశారని చెబుతున్న ఆమె చేస్తున్న పోరాటాలు చూస్తుంటే.. బీఆర్ఎస్ చేయలేని పనిని ఆమె ఒంటిచేత్తో చేస్తున్నట్లు కనిపిస్తోంది. కేసీఆర్, కేటీఆర్ వంటి అగ్రనేతలు ఇంకా వ్యూహాల్లో నిమగ్నమై ఉండగా, కవిత మాత్రం నేరుగా యాక్షన్ లోకి దిగడం బీఆర్ఎస్‌కు షాక్ లాంటిదే. కవిత ఇప్పుడు తన 'తెలంగాణ ఉద్యమ కాలం' నాటి పంథాను మళ్లీ ఎంచుకున్నారు. అప్పట్లో జాగృతి ద్వారా ఎలాగైతే ప్రజలను సమీకరించారో, ఇప్పుడు కూడా అదే ఫార్ములాతో వెళ్తున్నారు. చట్టసభల్లో గొంతుక కంటే.. వీధుల్లో చేసే పోరాటమే బలంగా వినిపిస్తుంది అనే సిద్ధాంతాన్ని ఆమె పాటిస్తున్నారు. జగదీష్ రెడ్డి చెప్పినట్లుగా పార్టీ ఇంకా ప్రతిపక్ష పాత్రకు అలవాటు పడకపోవచ్చు కానీ, కవిత మాత్రం ఇప్పటికే ఆ పాత్రలో ఒదిగిపోయారు. ప్రజా సమస్యలపై ఆమె చూపిస్తున్న ఈ తెగువ, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు ఆమెకు ప్రజల మద్దతును మరింత పెంచుతున్నాయి. భవిష్యత్తులో బీఆర్ఎస్ కేడర్ కూడా ఆమె నాయకత్వం వైపు మొగ్గు చూపినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కేటీఆర్ కూడా వెంటనే.. ప్రెస్మీట్లు, సోషల్ మీడియా విమర్శలకే పరిమితం కాకుడా.. ప్రత్యక్షంగా రాజకీయ యుద్ధాలకు దిగాలన్న అభిప్రాయం బీఆర్ఎస్ క్యాడర్ లో వినిపిస్తోంది.

## అడగడుగునా అడ్డంకులు... ముందుకు సాగేదెలా

హైదరాబాద్, మార్చి 14, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చాలనే రేవంత్ రెడ్డి సర్కార్ సంకల్పంలో 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్' కీలకమైనది. అయితే, ప్రారంభం నుంచీ ఈ ప్రాజెక్టు విమర్శలు, రాజకీయ వివాదాలు, నిర్వాసితుల ఆందోళనల మధ్య నలిగిపోతోంది. ఈ నేపథ్యంలో, అపోహలను తొలగించి, ప్రాజెక్టు పారదర్శకతను చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 500 మంది నిపుణులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈ ప్రాజెక్టు భవితవ్యాన్ని నిర్ణయించబోయే ఒక కీలక మలుపు.సాధారణంగా ఇలాంటి ప్రాజెక్టుల వివరణను అధికారులు లేదా కన్సల్టెంట్లు ఇస్తారు. కానీ మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎం స్వయంగా వివరణ ఇవ్వాలని నిర్ణయించుకోవడం వెనుక బలమైన రాజకీయ, పరిపాలనాపరమైన వ్యూహం ఉంది. బఫర్ జోన్ పరిధిలోని ఇళ్ల కూల్చివేతలు, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. బాధితుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నేరుగా ముఖ్యమంత్రే హామీ ఇస్తున్నారు అనే నమ్మకాన్ని కలిగించడం దీని ప్రధాన ఉద్దేశం. మూసీని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మారుస్తామన్న తన విజన్‌ను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడం ద్వారా, అభివృద్ధి నిరోధకులు ఎవరో ప్రజలే తేల్చుకోవాలనే సంకేతాన్ని ఆయన ఇవ్వనున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఉన్న స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వారికి వివరించడం ద్వారా నిధుల సమీకరణను సులభతరం చేసుకోవడం మరో లక్ష్యంముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్‌లో ఐదు దశల్లో జరగబోయే అభివృద్ధిని వివరించనున్నారు. మొదటి దశలో చేపట్టబోయే పనులు, అందుకు అవసరమైన భూసేకరణ, రక్షణ గోడల నిర్మాణం గురించి క్లారిటీ ఇవ్వనున్నారు. 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలకు చట్టబద్ధంగా విలువ లేకపోయినా, మానవీయ కోణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యామ్నాయ స్థలాలు, ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ ఇవ్వనున్నారు.

బాపూఘాట్ వద్ద రూ.400 కోట్లతో నిర్మించ తలపెట్టిన 'గాంధీ సరోవర్', నది ఇరువైపులా నిర్మించబోయే ఎకనామిక్ జోన్ల గురించి విడమర్చి చెప్పనున్నారు.ప్రాజెక్టుకు మోక్షం కలగడం అనేది ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. మేధా పాట్కర్ వంటి సామాజిక కార్యకర్తలు ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతున్నారు. ప్రజెంటేషన్ తర్వాత నిర్వాసితుల అనుమానాలు పటాపంచలైతేనే క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయి. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించారు.

ఒకవేళ ప్రతిపక్షాలు సానుకూలంగా స్పందిస్తే ప్రాజెక్టుకు రాజకీయ అడ్డంకులు తొలగుతాయి. లేనిపక్షంలో ఇది కేవలం అధికార పక్ష 'షో'గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కేవలం డిజైన్లు చూపడం కాకుండా, క్షేత్రస్థాయిలో పునరావాస పనులు ఏ మేరకు పకడ్బందీగా జరుగుతాయన్న దానిపైనే ప్రాజెక్టు విజయం ఆధారపడి ఉంటుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రజెంటేషన్ ద్వారా మూసీ ప్రాజెక్టును రాజకీయ వివాదం నుంచి అభివృద్ధి అజెండాగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం ఒక ప్రసంగం కాదు, హైదరాబాద్ భవిష్యత్తుపై ఆయన ఇస్తున్న భరోసా. ఈ వివరణ ప్రజల్లోకి బలంగా వెళ్తే, దశాబ్దాల కాలంగా మురుగు కూపంగా మారిన మూసీకి నిజంగానే పునరుజ్జీవం లభించే అవకాశం ఉంది. ఈ ప్రెజెంటేషన్ ఒక రకంగా మూసీ ప్రాజెక్టుకు అగ్నిపరీక్ష వంటిదని చెప్పవచ్చు.

## చివరి దశకు మావోయిస్టుల పోరాటం

వరంగల్, మార్చి 14, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక కీలకమైన అధ్యాయం అవిష్కృతంకానుంది. దశాబ్దాల కాలంగా సాయుధ పోరాట బాటలో సాగిన మావోయిస్టులు భారీ సంఖ్యలో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారు. . దశాబ్దాల కాలంపాటు అజ్ఞాతంలో ఉండి, సాయుధ పోరాటమే మార్గమని నమ్మిన మావోయిస్టు అగ్రనేతలు రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత సీనియర్ నాయకులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. దాదాపు గంటసేపు సాగిన సమావేశంలో మావోయిస్టు నేతలు తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీ విషయం కూడా చర్చకు వచ్చింది. నాలుగున్నర దశాబ్దాల పాటు అడవిని నమ్ముకొని పోరాటం చేసిన కీలక నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవలే డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయిన మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు, సెంట్రల్ మిలటరీ కమిషన్ ఇన్‌ఛార్జీ తిప్పిరి తిరుపతి(దేవ్‌జి), కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి(సంగ్రామ్), రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు(జగన్), రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి (గంగన్న) ముఖ్యమంత్రిని కలిశారు. వీరితోపాటు గతంలోనే లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాద్, పోతుల పద్మావతి కూడా ఉన్నారు. ఈ భేటీలో మావోయిస్టు నేతలు ఒక సంచలన ప్రతిపాదన చేశారు. కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే సాయుధ పోరాటాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగిస్తామని పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని రద్దు చేస్తామని దేవ్‌జి, రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అనుసరించిన పోరాట పంథాను వదిలి, చట్టపరంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్టు వెల్లడించారు. అంతేకాకుండా, ప్రభుత్వాలు సహరిస్తే రాజకీయ పార్టీగా మార్చేందుకు కూడా సిద్ధమని వారు తెలిపారు. ఈ ప్రతిపాదనపై స్పందించిన రేవంత్ రెడ్డి, ఈ అంశం తన పరిధిలో లేదని త్వరలోనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసినప్పుడు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు. కేంద్రం ఓకే అంటే కేంద్ర హోంమంత్రిని ఇక్కడికి పిలిపించి, ఒక భారీ సభ ఏర్పాటు చేసి ఈ విషయాన్ని ప్రకటిస్తామని సీఎం చెప్పారు. మావోయిస్టు నేతలు తమ పునరావాసం, ఇతర మౌలిక వసతుల గురించి ముఖ్యమంత్రి కీలక అభ్యర్థనలు చేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణమే ఆరోగ్య శ్రీ సదుపాయం కల్పించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం లొంగిపోయిన వారికి 30 ఏళ్ల క్రితం నాటి రివార్డు సొమ్మునే ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఇది ఎక్కువగా ఉందని తెలిపారు. దీనిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై క్యాబినెట్‌లో చర్చిస్తామని, అయితే వ్యవసాయ భూమి ఇవ్వడం సాధ్యం కాదని సీఎం స్పష్టం చేశారు. ఏవైనా రాజకీయ అంశాలు ఉంటే ప్రభుత్వ సలహాదారు కేశవరావును, ఆర్థికపరమైన అంశాల కోసం వేం నరేందర్‌రెడ్డిని కలవాలని సీఎం సూచించారు. జన జీవన స్రవంతిలో కలిసిన నేతలకు ఎలాంటి భద్రతా పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. హింస దేనికీ పరిష్కారం కాదని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన హితవు పలికారు. సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్‌కు చెందిన సుజాతక్కతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మల్లోజుల కోటేశ్వరరావు భార్య అయిన ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలు, వారికి ప్రభుత్వం తరఫున అందే పునరావాస ప్యాకేజీలు, ఈ పరిణామం వెనుక ఉన్న కీలక అంశాలను సీఎం వివరించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం తక్షణ సహాయంతో పాటు, వారు సమాజంలో గౌరవప్రదంగా బతకడానికి అవసరమయ్యే ఉపాధి, ఇతర వసతులను కల్పిస్తుంది. ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, హింసను వీడి వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని బలమైన సందేశాన్ని పంపాలని భావిస్తున్నారు.

## 3 కార్పొరేషన్లకు విడివిడిగా ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 14, హైదరాబాద్ మహానగర పాలనలో కొత్త అధ్యాయం మొదలైంది. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పటికే అమలులోకి వచ్చింది. ముగ్గురు కమిషనర్ల నియామకం కూడా పూర్తి కావడంతో, ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల నిర్వహణపై పడింది. అయితే, మూడు కార్పొరేషన్లకు ఒకేసారి కాకుండా, ఒక్కో కార్పొరేషన్‌కు విడివిడిగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇలా చేయడానికి లోతైన రాజకీయ వ్యూహం ఉన్నట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కో మున్సిపల్ కార్పొరేషన్ లో వంద వార్డులు ఉన్నాయి. అయితే వాటిని మార్చాలనుకుంటున్నారు. వార్డుల సంఖ్యను పెంచడం ద్వారా ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఏకపక్షంగా పట్టు చిక్కకుండా చేయాలన్నది సర్కార్ ఆలోచనగా చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని బలమైన ఓటు బ్యాంకులను ముక్కలు చేయడం ద్వారా రాజకీయ శక్తిని వికేంద్రీకరించాలని చూస్తోంది. ఈ వార్డుల పునర్విభజన ఫలితాలే రాబోయే రోజుల్లో కొత్తగా ఏర్పడిన మూడు కార్పొరేషన్ల మేయర్ పీఠాలను ఎవరు అధిరోహించాలనేది నిర్ణయించేలా చేయాలనుకుంటున్నారు. మల్కాజ్‌గిరి వంటి కీలక ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో ఇంకా పటిష్టమైన యంత్రాంగం సిద్ధం కాలేదు. అక్కడ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికీ బలంగా ఉండటం అధికార పార్టీకి కొంత ఆందోళన కలిగిస్తోంది. ఒకేసారి ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగిలే ప్రమాదం ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అనుకూలమైన చోట ముందుగా, ప్రతికూలత ఉన్న చోట నిదానంగా ఎన్నికలు నిర్వహించడం ద్వారా నష్ట నివారణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి చోట్ల ఆంధ్ర మూలాలున్న ఓటర్లు అధికంగా ఉండే ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. ఈ ప్రాంతాల్లో గెలుపు ఏ పార్టీకైనా ప్రతిష్టాత్మకమే. అందుకే, తక్షణమే ఎన్నికలకు వెళ్లకుండా, అక్కడి ఓటర్లను ఆకట్టుకునేలా ప్రత్యేక అభివృద్ధి పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. సైబరాబాద్ పరిధిలో మౌలిక వసతుల కల్పన ద్వారా వారి విశ్వాసాన్ని పొందాకే ఎన్నికల బరిలోకి దిగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల వ్యూహంలో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి మూడు కార్పొరేషన్ల పరిధిలో 99 రోజుల ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను ప్రకటించారు. ఈ స్వల్ప కాలంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి, ఆపై భారీ స్థాయిలో ప్రారంభోత్సవాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని చూస్తున్నారు. ఒకవైపు పాలనను వికేంద్రీకరిస్తూనే, మరోవైపు అభివృద్ధి పనులతో ప్రత్యర్థుల విమర్శలకు చెక్ పెట్టాలనేది ప్రభుత్వ ఎత్తుగడగా కనిపిస్తోంది.మూడు కార్పొరేషన్లకు వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరపడం ద్వారా.. ఒక ప్రాంతంలో వచ్చిన ఫలితం లేదా ప్రభావాన్ని మరో ప్రాంతంలో తమకు అనుకూలంగా మార్చుకోవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఇది ప్రతిపక్షాల ఏకాగ్రతను దెబ్బతీయడంతో పాటు, అధికార యంత్రాంగాన్ని ఒకే చోట కేంద్రీకరించి గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భాగ్యనగర త్రిశూల వ్యూహంతో మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ సిద్ధం చేసినట్లు స్పష్టమవుతోంది. ఎంత మేర వర్కవుట్ అవుతాయన్నది వేచి చూడాల్సిందే.

## జిల్లాకో రింగ్ రోడ్...

వరంగల్, మార్చి 14, కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక జాతీయ రహదారులు, రైలు మార్గాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తోంది. ఒక్క తెలంగాణలోనే 2 వేల కిలోమీటర్లకుపైగా రహదారుల నిర్మాణం చేపట్టింది. తాజాగా రేవంత్ సర్కార్ కూడా రహదారుల విస్తరణ, కొత్త మార్గాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోంది. అభివృద్ధికి రహదారులు కీలకంగా మారడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళిక రచిస్తోంది. ఇది రాష్ట్రవ్యాప్త రవాణా వ్యవస్థను ఆధునికీకరించి, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.రాష్ట్రంలోని ప్రతీ ప్రధాన జిల్లా కేంద్రం(హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటివి) చుట్టూ రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు, ఇవి దగ్గర్లోని జాతీయ రహదారులు, హైవేలతో అనుసంధానం కలిగి ఉంటాయి. ఇది హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్, 340?347 కి.మీ. పొడవు, 4?6 లేన్లు)ను సప్లిమెంట్ చేస్తూ, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)కు వెలుపలి ప్రాంతాల్లోకి విస్తరిస్తుంది. మొత్తం 1,940 హెక్టార్ల భూమి అవసరం, భూసేకరణ ఇప్పటికే ప్రారంభమైంది.రింగ్ రోడ్ల నిర్మాణంతో 24 పట్టణాలు, 200 గ్రామాలను అనుసంధానం చేస్తుంది. దీంతో ట్రాఫిక్ 30 నుంచి 40 శాతం తగ్గుతుంది. లాజిస్టిక్స్ ఖర్చు తగ్గుతుంది. ఇండస్ట్రియల్ క్లస్టర్లు, లాజిస్టిక్ పార్కులు, రియల్ ఎస్టేట్, ఐటీ హబ్‌లు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. గ్రీన్‌ఫీల్డ్ రహదారులు, 72 హెక్టార్ల అటవీ భూమి రక్షణ, భవిష్యత్తులో ఆరు లేన్ల విస్తరణతో పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

ప్రణాళిక అమలులో సవాళ్లు..

భూసేకరణ ఆలస్యాలు, ఖర్చు పెరగడం ప్రధాన సమస్యలు. కానీ ఎన్‌హెచ్ఏఐ సహకారంతో 5 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారు. మూడేళ్లలో పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. ఈ రింగ్ రోడ్లు తెలంగాణను లాజిస్టిక్స్ హబ్‌గా మార్చి, గేమ్ చేంజర్ అవుతాయి.

## సారా కథ ఇంతింతకాదయా

మహబూబ్ నగర్, మార్చి 14, రాజకీయ నాయకులు సాధారణంగా ఓటర్లకు అభివృద్ధి మంత్రం వేస్తారు, కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాత్రం ఏకంగా ఆరోగ్య మంత్రం కనిపెట్టారు. అది కూడా ఎక్కడో విదేశాల్లో కాదు.. మన నాటు సారాలో! ఇప్ప పూవుతో కాచిన సారా తాగితే మనుషులు ఏకంగా 110 ఏళ్లు బతుకుతారని ఆయన సెలవిస్తున్నారు. ఆయన తీరు ప్రపంచ ఆరోగ్య సంస్థ తన హెల్త్ బులిటెన్లను మార్చుకోవాలేమో అన్న అనుమానం కలుగుతోంది. అనిరుధ్ రెడ్డి లాజిక్ ప్రకారం.. ప్రస్తుతం మనం వాడుతున్నవన్నీ కల్తీ వస్తువులే, కానీ ఇప్ప పూవుతో తయారు చేసే సారా మాత్రం స్వచ్ఛమైన ఆర్గానిక్ ప్రొడక్ట్ అట. సారా వల్ల ఆరోగ్యం చెడిపోతుందని నిషేధిస్తే.. ఎమ్మెల్యే గారు మాత్రం అది ఆయుష్షును పెంచే అమృతం అని సర్టిఫికేట్ ఇచ్చేస్తున్నారు. పైగా తాను స్టడీ చేశానని కూడా చెబుతున్నారు. సారా తాగితే ఆరోగ్యం.. 110 ఏళ్ల ఆయుష్షు ఖాయం అని ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఆయన చెబుతుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో విరుచుకుపడుతున్నారు. ఇన్నాళ్లూ ఈ డైట్ ప్లాన్ తెలియక కదా మేము ప్రోటీన్ షేక్స్, గ్రీన్ టీలు తాగి వేస్ట్ అయిపోయాం అని సోషల్ మీడియాలో జోకులు పేలుతున్నాయి. అనిరుధ్ రెడ్డి కనిపెట్టిన ఈ లాంగ్ లైఫ్ సీక్రెట్ విన్నాక, మందుబాబులు కూడా మా ఎమ్మెల్యే గారు మా కోసం ఏదో ఒక కొత్త స్కీమ్ తెస్తారని తెలుసు.. కానీ ఇది మరీ అదిరిపోయింది అని మురిసిపోతున్నారు. అనిరుధ్ రెడ్డి తెలంగాణలో నిషేధించిన సారాను తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా మాట్లాడతానని అంటున్నారు. ఆయన మాటలు నమ్మి ఎవరైనా రేపటి నుంచి 'ఆర్గానిక్' పేరుతో సారా బాటిళ్లకు అతుక్కుపోతే, వారి జీవితం 110 ఏళ్ల దాకా వెళ్తుందో లేదో తెలియదు కానీ, వారి లివర్ మాత్రం త్వరగానే సెలవు తీసుకుంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అనిరుధ్ రెడ్డి గారు తన సారా పురాణం తో కాంగ్రెస్ పార్టీలో కూడా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యారు. మరి ఈ ఆర్గానిక్ సారా ఫార్ములాను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుందా? లేక ఎమ్మెల్యే గారి వ్యక్తిగత హెల్త్ టిప్‌గా మాత్రమే మిగిలిపోతుందా? అనేది చూడాలి.

## ఖమ్మం లో పదవ తరగతి పరీక్షలు..

ఖమ్మం జిల్లాలో పదవవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. శనివారం నుండి ఏప్రిల్ 14 వరకు కొనసాగనున్నాయి. ఖమ్మం జిల్లాలో 98 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఖమ్మం జిల్లాలో 17,293 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కొత్తగూడెం జిల్లా 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,731 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేసారు. ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్ష కొనసాగుతుంది . పరీక్ష మొదలైన 5 నిముషాల వరకు లోనికి అనుమతిస్తారు. పరీక్షా కేంద్ర ఏదైనా సమస్యలు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటుచేసారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు యుద్ధం సెగ

విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఇరాన్ యుద్ధం సెగ తగిలింది. ప్లాంట్కు ఎల్పీజీ రాకపోతే 10 రోజుల తర్వాత ఉత్పత్తి ఆగిపోతుంది. ప్రస్తుతం 120 టన్నులు మాత్రమే ఉంది..మరో 300 టన్నులకు డబ్బులు కట్టేసినా ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇది జరగకపోతే దేశంలో స్టీల్కు కృత్రిమ కొరత ఏర్పడుతుందని కార్మిక నాయకులు వాపోతున్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని అడ్డుకున్న స్థానికులు

జనగామ జిల్లా పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనానికి భూమిపూజ చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని స్థానికులు అడ్డుకున్నారు.

ఆ భూమి పాఠశాల క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేసిందని, వేరే ప్రభుత్వ భూమిలో మహిళాశక్తి భవనం నిర్మించాలని, క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన భూమిలో వేరే భవనాలు ఎలా కడతారని యశస్విని రెడ్డిని ప్రశ్నించారు.అక్కడే ఉన్నవారు వీడియో తీస్తుండగా, యశస్విని రెడ్డి పీఏ రాజేష్ గౌడ్ ఫోన్ లాక్కున్నాడు. ఇదేంటని ప్రశ్నించగా స్థానిక ఎస్ఐ పవన్ కుమార్ వీరంగం సృష్టించారు. తమను బెదిరించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను స్థానికులు డిమాండ్ చేసారు.

# అమ్మే నాన్నను చంపేసింది.



భద్రాద్రి కొత్తగూడెం ఒక భార్య ప్రియుడి సహాయంతో భర్తను చంపి సహజ మరణంగా చిత్రీకరించింది. నాన్నను అమ్మ, ఇంకో వ్యక్తి కలిసి చంపారని అంత్యక్రియల తరువాత కూతురు తెలపడంతో పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసారు.

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో ఎస్డీ.జాఫర్ సెంట్రింగ్ కూలీగా పని చేస్తూన్నాడు. 13 ఏళ్ల క్రితం ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామానికి చెందిన ఖతిజాను వివాహం చేసుకున్నాడు.

దంపతులు పదేళ్లు తిప్పనపల్లిలో నివాసం ఉండి, గత మూడేళ్లుగా చింతలపూడిలో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు హాస్టల్లో ఉండి చదువుతుండగా, ఎనిమిదేళ్ల కూతురు వీళ్ల దగ్గరే వుంటోంది. ఈ క్రమంలో చింతలపూడి వాసి మీరాతో ఖతిజాకు వివాహేతర సంబంధం ఏర్పడడంతో, వీరి మధ్య గొడవలు జరిగి, ఆరు నెలల క్రితం దంపతులు తిప్పనపల్లికి వచ్చేసారు. గ్రామం మారినా ఖతిజా మీరాతో రహస్యంగా మాట్లాడడం గమనించి, గత పది రోజులుగా ఆమెతో జాఫర్ గొడవ పడుతున్నాడు.

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న జాఫర్ను ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకుని, ప్రియుడితో కలిసి నిద్రపోతున్న సమయంలో మొహంపై దిండు పెట్టి హత్య చేసింది ఖతిజాజ. మద్యం సేవించి కిందపడి గాయాలయ్యాయని, తెల్లరేసరికి చనిపోయాడని అందరిని నమ్మించడంతో, బంధువులు అంత్యక్రియలు పూర్తి చేసారు. తరువాత కూతురితో మాట్లాడుతుండగా, తన తండ్రిని అమ్మ, మరో వ్యక్తి కలిసి చంపేశారని బంధువులకు తెలిపింది.

దీంతో కుటుంబసభ్యులు ఖతిజాను చితకబాది పోలీసులకు సమాచారమిచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దివంగత పొదిల విజయలక్ష్మికి ఘన నివాళులు



## ఎంపీ వద్దిరాజు

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి శుక్రవారం దివంగతులయ్యారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు,కాపు జేఏసీ ఛైర్మన్ చందు జనార్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితర ప్రముఖులు శనివారం ఉదయం వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ విజయలక్ష్మి అంతిమయాత్రలో పార్థివదేహాన్ని ఉంచిన పాడేను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.దివంగత విజయలక్ష్మి భర్త దేవేందర్, కుమారుడు రవికుమార్,కుమార్తె శైలజ, వారి కుటుంబ సభ్యులను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు,జనార్ధన్, రామారావు, పోలీస్ అధికారులు రామోజీ రమేష్,సాధుల సారంగపాణి, ఎక్సైజ్ శాఖ అధికారి శ్యామ్, బీఆర్ఎస్ నాయకుడు బచ్చు విజయ్ కుమార్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# చేనేత వృత్తిని కాపాడుకోవాలి మంత్రి తుమ్మల



హైదరాబాద్ దేశ సంస్కృతి-కళావైభవాన్ని చాటి చెప్పే చేనేత వృత్తిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అమీర్పేట కమ్మ సంఘంలో ప్రత్యేక చేనేత మార్కెటింగ్ ఈవెంట్-2026 పేరిట ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం నేతన్నల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను తప్పక ధరించాలని కోరారు. చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదా రునలు అందించి వారికి ప్రోత్సాహం అందించడానికి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామని చేనేత అభివృద్ధి కమిషనర్ డాక్టర్ అరుణ్కుమార్ తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన చేనేతకారుల సిల్క్, కాటన్ వస్త్రాలు ఎక్స్పోలో ప్రజలకు అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న వైకాపా నేతలు

తిరుమల. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శనివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ విరామ సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.అదేవిధంగా మాజీ మంత్రి విడదల రజిని కూడా శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి సైతం స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.దర్శనం అనంతరం ఆలయం వెలుపల వీరు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

# పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్

పాడేరు జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాడేరు నియోజక వర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరి పుత్రుల మధ్య పార్టీ పతాకాన్ని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస రావు, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరు గంగులయ్య తదితరులు హాజరయ్యారు.


# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన స్వామిజీ

సంగారెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ను విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి కలిసారు. కోకాపేట శారదాపీఠంలో జరిగే ఉగాది ఆస్థానానికి రావాలని ఆహ్వానించారు. శ్రీరామనవమి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. శారదాపీఠం సమస్యను వెంటనే పరిష్కరించిన సీఎం రేవంత్కు స్వామిజీ అభినందనలు తెలిపారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ చూపిన శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని ఆశీర్వదించి ప్రసాదాలు అందించారు. సమావేశంలో మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గోన్నారు.



# గూడ్స్ రైలు ఢీ.. ముగ్గురి మృతి

మహారాష్ట్రలోని పాల్ఘర్ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి గూడ్స్ రైలు ఢీకొని ముగ్గురు యువకులు మరణించారు. పట్టాలపై నడుస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. అయితే, సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీసులు తమను వెంబడించడంతోనే భయంతో యువకులు పట్టాలపైకి పరుగులు తీశారని మృతుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ, ప్రస్తుతానికి ప్రమాదవశాత్తు మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పేర్ని నాని ఇంటి దగ్గర ఉద్రిక్తత

మచిలీపట్నం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కోసం పేర్ని నాని ఇంటి వద్ద ఆంక్షలు విధించడం వివాదానికి దారి తీసింది. పేర్ని నాని ఇంటికి ఎవరినీ రాకుండా పోలీసుల మోహరించారు. ఇంట్లో పనివారిని కూడా రాకుండా అడ్డుకున్నారు. పేర్ని నాని ఇంటి వద్దే కృష్ణాజిల్లా వైసీపీ కార్యాలయం వుంది. పార్టీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని కూడా వెళ్లనివ్వలేదు. పేర్ని నాని ఇంటికి వెళ్లే మార్గాన్ని బారికేడ్లతో మూసేసారు. వైసీపీ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ ను పోలీసులు తోసేసారు. పోలీసుల తీరుపై పేర్ని నాని మండిపడ్డారు. సెక్షన్ 30 అమలులో ఉందంటూ సమాధానం పోలీసులు ఇచ్చారు. జనసేన కార్యక్రమానికి వర్తించని సెక్షన్ 30.. తమకు ఎలా వర్తిస్తుందని పోలీసులను పేర్ని నాని నిలదీసారు. సెక్షన్ 30 ఆర్డర్ చూపించమని ప్రశ్నించారు.

ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షలు

## పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

నిర్మల్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, నిర్మల్ రూరల్ ఏరియా లోని మేధా మోడల్ స్కూల్, పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ,తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 ఃఔా సెక్షన్ పక్కగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సహకరించాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ సందర్శనలో, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య,ఎస్ఐ లింబాద్రి, తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాల నేపథ్యం
# పిల్లలతో సహ తల్లి ఆత్మహత్యాయత్నం
# బతికిపోయిన కుమార్తె





హైదరాబాద్ బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ నగర్ లో కుటుంబ కలహాలతో సత్యవేణి అనే గృహిణి తన ఐదేళ్ల కుమారుడు రుద్రాన్ష్,రెండేళ్ల కుమార్తె తన్విక గొంతు నులిమి,తాను ఉరేసుకొని మృతి చెందింది. కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా కుమార్తె పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. మ్యారేజ్ డే సందర్భంగా సరదాగా బైటకి వెళ్దాం అన్ని భార్య అడగడం తో భర్త వొద్దు అన్నాడంతో అవేదన కు గురై ఇద్దరి మధ్య గొడవ జవరిగింది. తన ఇద్దరు పిల్లలకు చంపి తాను ఉరి వేసుకొంది. ఇంట్లో వాళ్ళు ఎవ్వరు బైటకి రావడం లేదు అన్ని గమనించిన ఇంటి పక్కన వాళు ళ, తలుపు ఎంత కొట్టిన తీయకపోడంతో కిట్ కి లోంచి చూసి పోలీసులకు ఫోన్ చేసారు.

## ట్రాక్టర్ బోల్తాడ్రైవర్ కు గాయాలు

మద్రిపాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలో ట్రాక్టర్ ప్రమాదం జరిగింది. నెర్దనంపాడు గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో ఘటన జరిగింది. ఇనుప సువ్వలు లోడ్తో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఓవర్లోడ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్కు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన డ్రైవర్ను చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు.

# చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## రికార్డులు లేని 16 వాహనాలు స్వాధీనం
## 14 సస్పెక్ట్ షీటర్లు, రెడ్ శాండల్ స్మగ్లర్లుకు కౌన్సిలింగ్
## అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...
## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక

కడప మార్చి 14: శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో " ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు





మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీ ల్లో రికార్డులు లేని 16 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు.రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, రెడ్ శాండల్ స్మగ్లర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ గురించి మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని మైదుకూరు డి.ఎస్పీ శ్రీరాజేంద్ర ప్రసాద్ సూచించారు.కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో మై మైదుకూరు రూరల్ సి.ఐ శివ శంకర్, ఖాజీపేట సి.ఐ వంశీధర్, బద్వేల్ సి.ఐ క్రిష్ణయ్య మరియు ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుదల: మంత్రి సీతక్క



హైదరాబాద్ మంత్రి సీతక్క మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుదల చేసింది.ఇంతకుముందు కూడా ఇదే మొత్తంలో నిధులు విడుదల చేయగా, తాజా విడతతో కలిపి 2024?25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బకాయిల చెల్లింపులువిషయాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు, ఇతర నివేదికలను కేంద్రానికి సమయానికి సమర్పిస్తున్నందున నిధుల విడుదల వేగవంతమైందని ఆమె పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలు చేస్తున్నందుకు గుర్తింపుగా కేంద్రం ఈ నిధులను విడుదల చేసినట్లు మంత్రి వివరించారు.

# రాజశ్యామల ఆలయ ఉత్సవాలకు రండి హరీష్ రావుకు ఆహ్వానం



హైదరాబాద్ కోకాపేట నియోపోలిస్ లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి హరీష్ రావును విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి కోరారు. హరీష్ రావు మాట్లాడుతూ శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రార్థించడం జరిగిందని అన్నారు.

## శ్రీవారి ఆలయంలో మార్చి నెలలో మూడు ఆస్థానాలు

తిరుమల, 2026 మార్చి 14 తెలుగు ఉగాది, శ్రీరామనవమి ముఖ్య పండుగలను పురస్కరించుకుని ఈ మార్చి నెలలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మూడు ఆస్థానాలు నిర్వహించనున్నారు.ఆస్థానం అనేది ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఆలయ దర్బారు. ప్రత్యేక పర్వదినాలలో గరుడాళ్వార్ సన్నిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ.

ఉగాది ఆస్థానం

మార్చి 19న శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా మూలవిరాట్ మరియు ఉత్సవమూర్తులకు కొత్త వస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారి సన్నిధిలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు జరుగుతుంది.

శ్రీరామనవమి ఆస్థానం

మార్చి 27వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా గరుడాళ్వార్ సన్నిధిలో రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు ఆస్థానం నిర్వహిస్తారు. దీనికి ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ నిర్వహించబడుతుంది. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.

# ఛార్మినార్ ప్రాంతంలో బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్ స్వాధీనం



హైదరాబాద్ హైదరాబాద్‌లోని ఛార్మినార్ ప్రాంతంలో బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్‌ను నిల్వ ఉంచిన గోడౌన్‌పై బహదూర్‌పురా పోలీసులు దాడి చేసి భారీగా స్వాధీనం చేసుకున్నారు.ఆహార భద్రతకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఈ ఫంగస్ పట్టిన డ్రై ఫ్రూట్స్ ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.నాసిరకం మరియు బూజు పట్టిన ఆహార పదార్థాలను మార్కెట్‌లో విక్రయించడం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇటువంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దాం

## 16న డి సి ఎల్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేద్దాం
## ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ పిలుపు

తిరుపతి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను కుట్రపూరితంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురానిందని దీనిని ప్రతి కార్మికుడు వ్యతిరేకించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టానికి సవరణలు ప్రతిపాదించి కార్మికుల ప్రాథమిక హక్కు అయినా సమ్మె హక్కును పూర్తిగా దెబ్బతీయడానికి కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. మేడే పోరాటం ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చి వేస్తున్నారని, వేతనాన్ని లెక్కించే పద్ధతిని వర్తింపజేసే పద్ధతిని దెబ్బతీయడం ద్వారా, వేతనాలు పెరుగుతున్న ధరలకు అలాగే జీవన వ్యయానికి విరుద్ధంగా కనిష్ట స్థాయికి కుదించాలని చూస్తున్నారన్నారు. పని స్థలాల్లో భద్రతను, రక్షణను యాజమాన్యాల సెల్ఫ్ సర్టిఫికెట్లకు పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు. కోట్లాదిమంది కార్మికులు నిర్మాణ రంగంలో పని చేస్తుంటే వారి సంక్షేమ బోర్డుకం నిధులను సమీకరించే సెస్సు వసూళ్లను తగ్గిస్తున్నారన్నారు. అత్యంత ప్రమాదకర పరిస్థితులలో పనిచేసే కార్మికులకు చట్టపరమైన




రక్షణలను కేంద్రం తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లు హరించి వేస్తాయన్నారు. ఆటో మోటార్ కార్మికులు, హమాలీ ఇతర అనేక రంగాల్లో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయడానికి కూడా ఈ లేబర్ కోడ్లు పట్టించుకోలేదన్నారు. అంగన్వాడి, ఆశా , మధ్యాహ్నం భోజన, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా ఇతర స్కీం వర్కర్లలో బండ చాకిరి చేసే కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలనే డిమాండ్ ఈ కోడ్లు ద్వారా అమలు కాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు కాబోతున్న నాలుగు లేబర్ కోడ్లును అడ్డుకోవడానికి కార్మిక వర్గం సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 23న ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే మహా ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈనెల 23న ఛలో విజయవాడ గోడ పత్రిక లను ఆవిష్కరించారు. ఐఎఫ్టీయు జిల్లా కోశాధికారి కుదుం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షురాలు జి.భారతి, అంగన్వాడి కార్యదర్శి నాగరత్న, అధ్యక్షురాలు సుజాత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాణి, అధ్యక్షురాలు లక్ష్మీ కళ, శాంతి, కవిత, చంద్రగిరి రేఖ, ఏపి ప్రగతిశీల హాకర్స్ యూనియన్ అధ్యక్షుడు దిలీప్, ఐఎఫ్టీయు నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో తండ్రి మృతి.. బాధను దిగమింగుకుని పదవ తరగతి పరీక్ష రాసిన కొడుకు



యాదాద్రి భువనగిరి మోత్కూరులో శుక్రవారం రాత్రి 10 గంటలకు గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయుడు కూరెళ్ళ ఎల్లయ్య మృతి చెందాడు. కుమారుడు హర్షవర్ధన్, తండ్రి మృతి బాధను దిగమింగుకుని శనివారం పదవ తరగతి పరీక్షకు హాజరైయాడు.

## విధుశేకరుడు నకిలీ శంకరాచార్యులు అతనిపై కేసు నమోదు చేయాలి

తిరుపతి స్వర్ణ హంపి పంపా క్షేత్రం, గోవింద ఆనంద సరస్వతి స్వామి మీడియాతో మాట్లాడారు. పంపాలోని కిష్కింద మాత్రమే హనుమంతుడి జన్మస్థానమని దేశవ్యాప్తంగా నిర్ణయం చేయడం జరిగింది. 120 కోట్లతో కర్ణాటక ప్రభుత్వం కిష్కిందలోని హనుమత్ జన్మస్థలాన్ని అభివృద్ధి చేయబోతోంది. వసంత పంచమి రోజు భూమి పూజ జరిగింది. పంపాలో శ్రీవారి కల్యాణోత్సవంలో జరగబోతుందని అన్నారు.తిరుమలలో హనుమత్ జననం జరిగిందని ఎలాంటి అధీకృత ఆధారాలు తమ వద్దలేదని టిటిడి కోర్టుకు అఫిడవిట్ ద్వారా తెలియజేసింది. భక్తులు ఎవరు కూడా తిరుమలలో హనుమంతుడు జననం జరిగినట్టు నమ్మమని కూడా కోరడం లేదని టీటీడీ ఆ అఫిడవిట్ లో పేర్కొంది.తిరుమలలో అంజనాద్రి అనేందుకు ఎలాంటి ప్రమాణం లేదని అన్నారు.కర్ణాటకలోని శృంగేరి భారతీ తీర్థస్వామి శంకరాచార్ల జనన విషయంలో శంకర్ పీఠానికి ద్రోహం చేస్తున్నారు. కర్ణాటకలో 14 మంది నకిలీ శంకరాచార్యులు తిరుగుతున్నారు.శృంగేరి శంకర పీఠానికి చెందిన విధుశేకరుడు ఉత్తరాధికారి మాత్రమే. ఆయన శ్రీశైలంలో భ్రమరానీభిక ఆలయ గర్భాలయానికి బలవంతంగా వెళ్లారు. విధుశేకరుడు నకిలీ శంకరాచార్యులు. ఆదిశంకరాచార్యులు 2,500 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నియమావళిని శృంగేరి పీఠం పాటించడం లేదు. శంకరాచార్యులు పెట్టిన నియమాను ప్రకారం విధిశేఖరుడూ ఉత్తరాధికారి కూడా కాదు. అతని సన్యాసం కూడా శాస్త్రబద్ధంగా జరగలేదు. చంద్రమౌళీశ్వరుడి విగ్రహం కర్ణాటకలోని శృంగేరి పీఠంలో మాత్రమే ఇప్పుడు ఉంది. చంద్రమౌళీశ్వరుడికి పూజ చేస్తున్నట్టుగా విధిశేఖరుడు తిరుపతిలో తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడు. శంకరాచార్యుడు నేనే అని చెప్పి, రాష్ట్రపతి భవన్ లోకి వెళ్ళాడు. అలాగే విధుశేఖరుడు చాలామంది రాజకీయ నాయకుల ఇండ్లకు శంకరాచార్యులు అని చెప్పుకొని వెళుతున్నాడు. నిజాలు తెలుసుకున్న తర్వాత ఇలాంటి పని చేసిన విధిశేఖరుడుపై రాష్ట్రపతి భవన్ విచారణకు ఆదేశించింది. విధిశేఖరుని పై అనేక కేసులు ఉన్నాయి.ఈ నకిలీ స్వామిపై కేసు పెట్టి చంద్రబాబు అతన్ని జైల్లో వేయాలని అన్నారు. శంకరచార్యులు పై త్రిదండి చిన్నజీయర్ స్వామి కామెంట్స్ పై గోవింద ఆనంద సరస్వతి స్పందించారు. శంకరాచార్యులు వారే నాలుగు పీఠాలను ఏర్పాటు చేశారని, మేము నిరూపిస్తే త్రిదండి చిన్నజీయర్ స్వామి సమతామూర్తి రామానుజాచార్య విగ్రహం తీసి శంకరాచార్యులు విగ్రహం పెడతారా.. రామానుజాచార్యులకి నిలువు నామం తీసి అడ్డ నామం పెడతారా. మీరు ఏ రియల్ ఎస్టేట్ వ్యాపారనీ చేసుకుంటే చేసుకోండి...శంకరాచార్యుల జోలికి మాత్రం రాకండని అన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగాలి

### పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా



**-ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 14, 2026-ఆదిలాబాద్ : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఆదిలాబాద్ పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో ఉన్న సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి గదిని తిరుగుతూ పరీక్ష జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెలుతురు, ఫ్యాన్లు, తాగునీరు, బెంచీలు వంటి కనీస మౌలిక వసతులు ఉన్నాయా? లేదా? అని స్వయంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీస్తూ.. హాజరు శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. "విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పరీక్షలు ముగిసే వరకు ఇదే అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ

తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి:

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**-ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** మారుమూల గ్రామాల నుంచి వెలువడుతున్న సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి వాటిని పారిశ్రామిక స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 40 మందికి పైగా యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు, పర్యావరణహిత ఇంధన వనరులు, ఆరోగ్య రంగానికి సంబంధించిన వినూత్న నమూనాలు కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కేవలం మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్న ప్రతిభను వెలికితీయడం అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలను వెలికితీసి వాటిని వ్యాపార మార్గాలుగా మలచడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణుల బృందం ఆవిష్కర్తలతో ప్రత్యక్షంగా చర్చించి వారి ఆలోచనలను మరింత మెరుగుపరుచుకునే విధంగా మార్గనిర్దేశం చేసింది. ఐడియా వ్యాలిడేషన్, ప్రోటోటైపింగ్, గో-టు-మార్కెట్ స్ట్రాటజీ, నిధుల సమీకరణ, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆవిష్కర్తలకు అవగాహన కల్పించారు.

అనంతరం వినూత్న ఆలోచనలతో పాల్గొన్న యువకులు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి వారి ఆవిష్కరణల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం ఆవిష్కర్తలను అధికారులు మెమెంటోలు, పూల మొక్కలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ రమేష్, డిపిఆర్ఓ ఇ. విష్ణువర్ధన్, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఈడీఎం రవి, రెడ్కో డి.ఎం శ్రీనివాస్, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ నికినీ వర్మ, ౧+×జ ప్రతినిధులు ప్రణయ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిది** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిది లోని ఎం.వి.ఆర్ నర్సరీ , భవాని నగర్ నర్సరీ లను సందర్శించి అక్కడ పెంచబడుతున్న మొక్క లను పరిశీలించడం జరిగింది. అనంతరం గోదావరి జలాల ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా పై ఫిల్టర్ బెడ్ సిబ్బందిని విచారించడం ఫిల్టర్ బెడ్ లో నీటి సరఫరా చేయు మోటార్ పంప్ ఒకటి పనిచేయకపోవడాన్ని పరిశీలించి వెంటనే రిపేరింగ్ చేయించవలసిందిగా , ఈ వేసవిలో నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులుఎదుర్కోకుండా చర్యలను చేపట్టవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ వేణు ప్రసాద్ హార్టికల్చర్ఇంచార్జ్akhthar Hussain మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత లేదు:

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**-ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి** జిల్లాలో గృహ అవసరాలతో పాటు విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, చమురు కంపెనీల సేల్స్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రతిరోజూ బుకింగ్, సరఫరా వివరాలపై నివేదిక సమర్పించాలని డీలర్లను ఆదేశించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, వసతి గృహాలు, అనాధ శరణాలయాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు.

గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టేందుకు పౌర సరఫరాల అధికారులు, డి.టి.లు, ఎస్.ఐ.లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సకాలంలో డెలివరీ అందాలని, డెలివరీ బాయ్స్ సిలిండర్లను దారి మళ్లించకుండా డీలర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే, సిలిండర్లలో గ్యాస్ తూకం కచ్చితంగా ఉండాలని, తూనికల కొలతల శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి స్టా+ గ్యాస్ సిలిండర్ల నిల్వలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ సురేందర్, అటవీశాఖ అధికారులు ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు..ప్రజల్లో ఉన్న భయాలు అధికారులు తొలగించాలి:

### పెండింగ్ భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, మండల స్థాయి అధికారులు గ్రామాల్లో ప్రజల ఆందోళనలు తొలగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, పలు రెవెన్యూ అంశాలపై తహసిల్దార్లతో జూమ్ కాల్ ద్వారా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ఈ విషయంలో ప్రజల భయాలు తొలగించాలని పేర్కొన్నారు. గృహవసరాల గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో పకడ్బందీగా అమలు పరచాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలలో అధికారులు స్వయంగా పాల్గొంటూ, ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.

పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల్లో భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉంచకూడదని పేర్కొన్నారు. ఆయా పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని వివరించారు.

మండల స్థాయి అధికారులంతా ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

ఈ సమావేశంలో, జూమ్ కాల్ ద్వారా జిల్లా ఎస్పీ జానకి షర్మిల పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు.. మండలాల్లో గ్యాస్ ఏజెన్సీల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు.




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు శనివారం మండలాల్లో అధికారులు గ్యాస్ ఏజెన్సీలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. తహసిల్దార్లు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఏజెన్సీలలో తనిఖీలు చేశారు.

ఆయా మండలాల్లో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల్లో గల స్టాక్, అమ్మకానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. గోదాములలో గల సిలిండర్లను పరిశీలించారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితులలో సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆదేశించారు. ప్రజల అవసరాల మేరకు సిలిండర్లను అందించాలని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ లో అమ్మిన, పక్కదారి పట్టించిన, కృత్రిమ కొరత సృష్టించిన, కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల కొనుగోలు కొరకు వచ్చిన ప్రజలతో పలువురు అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, తగినంత స్టాక్ అందుబాటులో ఉందని, ప్రజల అవసరాల మేరకు సిలిండర్లను అందిస్తామని వారికి తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల విషయంలో భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని వివరించారు.



# ఆర్టీసీలో సమ్మె నోటీస్

హైదరాబాద్, మార్చి 14,తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న నేతృత్వంలో ఆర్టీసీ కార్మికులు బస్ భవన్‌లో అధికారులను కలిశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఆర్టీసీ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. అలాగే 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమ్మె నోటీసులో ఆర్టీసీ కార్మికులు కీలక డిమాండ్లు ప్రస్తావించారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న 'మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా అందించే నిధులను కోత లేకుండా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ తరుపున ఆర్టీసీకి రావాల్సిన పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత తోపాటు ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. అలాగే ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని కోరారు. ఇక అన్ని కేటగిరీల్లోని సిబ్బందిపై అధిక పనిభారం తగ్గించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

# ఏ పార్టీ చూసిన అంతేగా... అంతేగా

హైదరాబాద్, మార్చి 14, అనగనగా ఒక రాజు. ఓరోజు దర్బారులో పంచాయితీ నిర్వహిస్తున్నారు. ఓ దొంగతనం కేసులో అందరినీ విచారిస్తున్నారు. ఇంతకీ జరిగిన దొంగతనం ఏంటంటే.. ఓ రైతు మామిడి తోటలో కొందరు అక్రమంగా ప్రవేశించి మామిడి కాయలను దొంగిలించారు. ఆ తర్వాత వాటిని విక్రయించి, సొమ్ము చేసుకున్నారు.ఈ విషయాన్ని ఆ రైతు రాజుకు విన్నవించాడు. దీంతో పుర్వాపరాలు కనుకున్న రాజు దొంగతనం పంచాయతీని విచారించడం మొదలు పెట్టారు. అనుమానితులను పంచాయతీలో ప్రవేశపెట్టారు. ఒక్కొక్కరిని విచారించారు. అందరూ పొంతనలేని వివరాలు చెప్పారు. అయితే మామిడి కాయలను దొంగిలించామనే విషయాన్ని చెప్పకుండా విక్రయించిన విషయాన్నిఒప్పుకున్నారు. ఇదే విషయాన్ని పట్టుకున్న రాజు.. పదే పదే వారిని అడగడంతో మామిడికాయలను దొంగిలించామని ఒప్పుకున్నారు.రాజు విచారిస్తున్న సమయంలో ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఎవరూ తాము దొంగతనానికి పాల్పడలేదని చెప్పారు. ఈ ఉపోద్ఘాతం ఎందుకంటే.. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన పార్టీ, బాధిత పార్టీ చెబుతున్న మాటలు, వల్లె వేస్తున్న సుభాషితాలు అలాగే ఉన్నాయి మరి.వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆపరేషన్ ఆకర్ష్ కు తెరదీశారు. దుగ్యాల శ్రీనివాసరావు నుంచి మొదలు పెడితే సంతోష్ వరకు అందరూ కాంగ్రెస్ లో చేరారు. నాడు కేసీఆర్ ఆ పరిణామం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి ఎలా తీసుకుంటారు? పార్టీ ఫిరాయింపులకు ఎలా పాల్పడతారు అని ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఫిరాయింపులకు గేట్లు తెరిచారు కేసీఆర్. టీడీపీ నుంచి మొదలు పెడితే వైసీపీ వరకు ఏ పార్టీని వదలకుండా అందరినీ వదలకుండా కొనేశారు. శాసనసభలో, శాసనమండలిలో ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకున్నారు.తెలంగాణలో 2023లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అంతే కాదు, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పచ్చజెండా ఊపింది. దీంతో గులాబీ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పల్లవి పాడారు. దీనిని ప్రశ్నిస్తూ గులాబీ పార్టీ సుప్రీం కోర్టు దాకా వెళ్లింది. అనేక దఫాలుగా కేసును విచారించిన సుప్రీం కోర్టు నిర్ణయాధికారాన్ని స్పీకర్ కు వదిలేసింది. స్పీకర్ అనేక రకాలుగా విచారించి.. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు అని చెప్పడానికి రుజువులు లేవని తేల్చి పడేశారు.ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రజాస్వామ్యం సర్వనాశనమైందని విలపిస్తోంది. కానీ, అధికారంలో ఉన్నప్పుడు గులాబీ పార్టీ ఏ చేసింది? గులాబీ దళపతి ఎలాంటి వ్యాఖ్యలు చేశారు? అనే విషయాలను మర్చిపోతే ఎలా? ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో మాట్లాడే నైతికత గులాబీ పార్టీకి లేదు. సమర్థించుకునే స్థాయి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రంలేదు. ఎందుకంటే అందరూ గురవింద గింజలే.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు..

## ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 14 03 2026**హాస్టల్స్, హాస్పిటల్స్ లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం..
జిల్లాలో సరిపడా నిల్వలు..
యధావిధిగానే సరఫరా జరుగుతుంది..
సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తాం..
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు..
జిల్లా కలెక్టర్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది సభ్యులతో కమిటీ..
జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి





గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి
డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు.

జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 13వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 11 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 8 కేసులు నమోదు చేశారని చెప్పారు.

గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 లో
సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,
డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు, వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు...




శ్రీ విశ్వవసు సంవత్సరం ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం ఏకాదశి శనివారంనాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ఏకాదశి నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు.-జిల్లా విద్యాశాఖ శ్రీఅధికారి ఏ సిద్ధార్థ రెడ్డి


**ములుగు జిల్లా ప్రతినిధి ప్రజా బలం** మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ములుగు జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 3290 మంది విద్యార్థులకు గాను 3286 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 04గురు విద్యార్థులు అనుపస్థితి కాగా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి గారు తెలిపారు.



జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరియు డీఈఓ గారు 15 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వారు తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని వారు అన్నారు.

# ధనసిరి దివ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్, ఆఫీసర్ను సన్మానించిన డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 14(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామం సామాజిక కార్యకర్త ధనసిరి ప్రకాష్ కూతురు దినసరి దివ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసర్ను శనివారం నాడు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య పిఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సూపర్డెంట్ ను అభినందించడం జరిగింది తల్లిదండ్రులు ప్రకాష్ రాణి ఎంతో కష్టపడి తన కూతుర్ని చదివించడం జరిగింది గ్రూప్ ఫస్ట్ లో ర్యాంక్ సంపాదించుకున్న ధనసిరి దివ్య కష్టపడి చదువుకోవడం మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవడం తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం జరిగింది కష్టపడితే ఏదైనా సాధ్యమే అంటున్న దివ్య నాకు వచ్చిన ఉద్యోగం సమర్థవంతంగాను నిస్వార్థంతో ఇచ్చిన బాధ్యతను మమ్ము చేయకుండా కృషి చేస్తానన్నారు లక్ష్మయ్య మాట్లాడుతూ దివ్య ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి చదువుకు పేదరికం అడ్డు లేదు ఆర్థికము అసలే కాదు కష్టపడితే కలదు సుఖం ఆడపిల్లలంటే అలుసా అన్నింటిలో ముందు ఉంటాము తెలుసా అనే నినాదాన్ని నిరూపించిన దివ్య ఈ కార్యక్రమంలో కావ్య అమృతమ్మ అభిలాష్ జశ్వంత్ తేజ్ తదితరులు పాల్గొన్నారు

# పవన్ కు చంద్రబాబు శుభాకాంక్షలు



విజయవాడ జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయం. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు శుభాభినందనలని ఆయన అన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ఎంఈఓ బి అశోక్




**వికారాబాద్ నియోజకవర్గం మార్చి 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా** :మర్పల్లి పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మర్పల్లి మండల విద్యాధికారి బి అశోక్ తెలిపారు మరుపల్లి మండలంలో రెండు సెంటర్లు ఉన్నాయి జడ్పీహెచ్ఎస్ మర్పల్లి కలాన్ యొక్క సెంటర్ 240 మంది విద్యార్థులు ఉన్నట్టు తెలిపారు.అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ మీడియం సెంటర్లో 211 మంది ఉన్నట్టు తెలిపారు. ఈ యొక్క రెండు సెంట్రల్ లో కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు విద్యార్థులకు కావలసినటువంటి రూములలో ఫ్యాన్లు అదేవిధంగా లైటింగ్స్ అదేవిధంగా విద్యార్థులు తాగడానికి వాటర్ అదేవిధంగా విద్యార్థులకు కావలసినటువంటి అవసరాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు అధికారులు తెలిపారు ఈరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి తెలిపారు ఈ రెండు సెంటర్లకు సంబంధించి మొత్తం విద్యార్థులు 451 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు ఎవరు కూడా ఆబ్సెంట్ కాలేరని అందరు విద్యార్థులు పరీక్షకు సమయానికి వచ్చినట్లు మండల విద్యాధికారి తెలిపారు మండల విద్యాధికారి అశోక్ రెండు సెంటర్స్ ను కూడా తనిఖీ చేయడం జరిగింది ఎటువంటి అటంకాలు లేకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసినట్లు మండల విద్యాధికారి బి అశోక్ తెలుపడం జరిగింది

## ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక,మానసిక ఉల్లాసం
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 :** రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని,ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు.ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించచడంతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు.కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని, నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగంగా పాటించాలని తెలిపారు. అనంతరం ఆర్.బి.హెచ్.వి. పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించచడం జరుగుతుందని, ఫస్ట్



లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్,బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు,ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్(థియరీ)పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించచడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించారు
## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. శుభ్రత పనులు,చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, త్రాగునీటి సరఫరా,ఇతర అన్ని అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో నస్పూర్,తీగల్ పహాడ్ లలోని జిగ్స్ ఉన్నత పాఠశాల,ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల తీరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సౌకర్యాల కల్పన,పరీక్షల పర్యవేక్షకులు,స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం,జిరాక్స్ సెంటర్ల మూసివేత, వైద్య శిబిరం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ ఇతర అన్ని అంశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తీసి పక్కన పెట్టించారు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని ఈరోజు వట్టిపల్లి మండల కేంద్రంలోని, అంబేద్కర్ విగ్రహం, రోడ్డు విస్తరణలో భాగంగా విగ్రహాన్ని చూసి పక్కన పెట్టించారు, రోడ్డు వెడల్పు పనులు పూర్తయిన వెంటనే అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని, రోడ్డు నడి మధ్యలో పెట్టాలని, ఈరోజు వట్టిపల్లి మండల దళిత నాయకులు పాల్గొని, అడగడం జరిగింది, ఈ కార్యక్రమానికి, అంబేద్కర్ మండల దళిత నాయకులు, దాసు, మండల మాల మహానాడు అధ్యక్షుడు, చంటి అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ వట్టిపల్లి మండల అధ్యక్షుడు, ఎర్రోళ్ల శివయ్య, వట్టిపల్లి ఎస్ఐ,లవ కుమార్, ఆర్డబ్ల్యూఎస్, ఏఈ, డిఈ, గారు మా ప్రతిపాదనను అంగీకరించలేరు, కావున అందరూ అంబేద్కర్ వారసులు, తగు నిర్ణయం తీసుకోవాలని, కోరుకుంటున్నాము, అందరికీ ఉద్యమాభి వందనాలు జై భీమ్.

## రహదారి పనులు వారం రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం
## ఆర్ అండ్ బి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ అధికారులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో, రోడ్డు పనుల ఇబ్బందులపై, వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలపై , స్పందించిన అధికారులు, (ఆర్అండ్ బి)(,డిఈఈ)రవీందర్,(ఏఈఈ,) శశాంక్, మున్సిపల్ ఇంజనీరింగ్,)

(ఏ ఈఈ ) శ్రీకాంత్, స్పందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రహదారి పనులు వారం రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామన్నారు, పనుల్లో వేగం పెంచుతామని, డ్రెన్ సైడు పూర్తి చేస్తామని, స్లాబ్ పనులు కూడా పూర్తి చేసి, రహదారి పనులకు ఇబ్బంది, లేకుండా చూస్తామన్నారు, (ఆర్ అండ్ బి)మున్సిపాలిటీ ఇంజనీరింగ్, విభాగం శాఖల సమన్వయంతో, పనులను సకాలంలో పూర్తిచేసేలా చూస్తామని తెలిపారు, మొత్తానికి స్థానిక ప్రజలు ప్రయాణికులు, వాహనదారులు,ఎదుర్కొంటున్న, క్షేత్రస్థాయి సమస్యలకు, పరిష్కారం లభించడంతో వాహనదారులు ప్రయాణికులు కొంత నెమ్మదించారు

## బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో
## ఆహ్వానించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 :** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వేమనపల్లి మండలంలోని దస్నాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మడే శ్రీనివాస్ ఐదు వాడల సభ్యులు కలిపి సుమారు 100 మంది,అలాగే వేమనపల్లి మండలంలోని కేతనపల్లి గ్రామపంచాయతీకి చెందిన గంగపుత్ర సంఘం నాయకులు సభ్యులు సుమారు 50 మంది బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ,పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.



ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండలం మాజీ జెడ్పిటిసి ఆర్. సంతోష్ కుమార్,వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ వేమనపల్లి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు నీల్వాయి సర్పంచ్ చెన్నూరి సమ్మయ్య,వేమనపల్లి మండల సర్పంచ్ ఉప్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి వీర్లపల్లి సిరిపురం జిపి నర్సరీలను సందర్శించిన మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 14(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని మర్పల్లి, సిరిపురం ,వీర్లపల్లి,గ్రామంలో నర్సరీని సందర్శించి నర్సరీలో మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన మొక్కలను పెంచాలని తొలకరి వర్షాలు వచ్చేసరికి మొక్కలు దృఢంగా ఉండాలనితగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఏపీవోఅంజిరెడ్డి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్కా రెడ్డి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు పాల్గొన్నారు

# మర్పల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
# గ్రామసర్పంచ్ మదుగు రామేశ్వర్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 14(ప్రజాబలం):** మర్పల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్ తెలిపారు,రవాణా సౌకర్యం మరియు రోడ్డు నిర్మాణాలు కీలకమని తెలిపారు7వ వార్డు కాలనీ వాసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యను మన ప్రియతమ నాయకులు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి ఆశీర్వాదంతో సి సి రోడ్డు అండర్ డ్రైనేజీ లు గ్రామపంచాయతీ భవనం ఇలా ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు వెళు న్నట్టు తెలిపారుగ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించి నూతన సి సి రోడ్డు ను ప్రారంభం చేయడం జరిగింది. ఏళ్ల తరబడి నిరీక్షించిన సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ ని ప్రజలు నిండు మనసుతో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదు గురామేశ్వర్ , రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాముల యాదవ్, మహమ్మద్ గౌసో ద్దీన్, మహమ్మద్ సలీమో ద్దీన్, జిల్లా నాయకులు యు రవీందర్,దివాకర్, నరసింహులు యాదవ్, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు యువ నాయకులు యువకులు పెద్ద ఎత్తున సిసి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు



## ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా కానుకలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి బెల్లంపల్లి మార్చి 14 :** రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బాబు క్యాంపు జామా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు,తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,బెల్లంపల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్,చైర్ పర్సన్ స్వాతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గానికి 3 లక్షల రూపాయలు కేటాయించి 750 తోఫా కిట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 14 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈరోజు శనివారము ఆందోల్ నియోజకవర్గ కేంద్రం లోని జోగిపేట, శ్రీరామ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు,




ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, (డి ఆర్ ఓ ) పాండు, రాష్ట్ర, (మార్క్ ఫెడ్ )మాజీ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు, జిల్లా వైద్యాధికారి డా, వసంత్ కుమార్, (డి యస్ పి,) ,సత్తయ్య గౌడ్, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14 :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్ పి జి సిలిండర్లు సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డిసిపి భాస్కర్,జిల్లా అదనప కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరావు,ఎసిపి ప్రకాష్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్యాస్ సిలిండర్ల కొరత లేదని,ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల బుకింగ్,నిల్వలపై సమీక్షిస్తున్నామని,కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు,గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు.గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓటిపి చెప్పి సహకరించాలని,హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి,బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద,ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో,గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com